VISALAANDHRA Phone No. 3531 ★ దయం ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర — మామూలుగా | పోస్టులో
వెంట — రూ. 4.52 — రూ. 5.00
6 నెలలకు — 2.30 — 2.50
3 నెలలకు — 1.72 — 1.00
సంవత్సరమొకటికు — 8.44 — 10.00
దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు
చందాదారులు

సంపుటి 21 సంచిక 130 | విజయవాడ 5-8-71 గురువారం | 6 పేజీలు 15 పై.

రాజ్యాంగసవరణబిల్లుకులోక్‌సభస్థూలంగాఆమోదం

బిల్లుకు అనుకూలంగా 352, వ్యతిరేకంగా 27 ఓట్లు; జనసంఘ్ సవరణకు తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 4

రాజ్యాంగం (24 వ) సవరణ బిల్లుకు లోక్‌సభ 352-27 ఓట్లతో స్థూలంగా నేడు ఆమోదాన్ని తెలియచేసింది.

బిల్లును సుప్రీంకోర్టు అభిప్రాయానికి పంపించాలంటూ జనసంఘ్ పక్ష నాయకుడు శ్రీ ఎ. వి. వాజ్‌పాయ్ ప్రవేశపెట్టిన సవరణను 353 ఓట్ల మెజారిటీతో సభ త్రోసిపుచ్చింది. రాజ్యాంగంలోని 143 (1) అర్టికిల్ ప్రకారం సుప్రీంకోర్టు అభిప్రాయానికి బిల్లు నివేదించాలనే యీ సవరణ తీర్మానానికి అనుకూలంగా 23 ఓట్లు వ్యతిరేకంగా 378 ఓట్లు వచ్చాయి.

బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించాలనే మరో సవరణను మూజువాణీ ఓటుతో సభ తిరస్కరించింది.

మూడింట రెండు వంతుల మెజారిటీ బిల్లు పరిశీలనకు లభించిందని స్పీకర్ ప్రకటించడంతో సభ్యులు హర్షం ప్రకటించారు.

ప్రతిపాదిత సవరణలు ఆమోదం పొందకపోవడం వల్ల రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం లభించింది.

బిల్లుపై సుప్రీంకోర్టు అభిప్రాయానికి పంపించాలంటూ జనసంఘ్ పక్ష నాయకుడు శ్రీ ఎ. వి. వాజ్‌పాయ్ ప్రవేశపెట్టిన సవరణను 353 ఓట్ల మెజారిటీతో సభ త్రోసిపుచ్చింది. రాజ్యాంగంలోని 143 (1) అర్టికిల్ ప్రకారం సుప్రీంకోర్టు అభిప్రాయానికి బిల్లు నివేదించాలనే యీ సవరణ తీర్మానానికి అనుకూలంగా 23 ఓట్లు వ్యతిరేకంగా 378 ఓట్లు వచ్చాయి.

బిల్లును ప్రజాభిప్రాయానికి పంపించాలనే మరో సవరణను మూజువాణీ ఓటుతో సభ తిరస్కరించింది.

మూడింట రెండు వంతుల మెజారిటీ బిల్లు పరిశీలనకు లభించిందని స్పీకర్ ప్రకటించడంతో సభ్యులు హర్షం ప్రకటించారు.

గోఖలే ప్రసంగం

అంతకుముందు న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రాథమిక హక్కులను సవరించడంలో పార్లమెంటు అధికారాన్ని పునరుద్ధరించడం సుప్రీంకోర్టుతో ఘర్షణకాదని అన్నారు.

ఈ చర్యను పార్లమెంటులో ఘర్షణగా సుప్రీంకోర్టు తీసుకోరనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

సుప్రీంకోర్టు తన పనులు తాను చేసుకోవచ్చును. అయితే పార్లమెంటు తన బాధ్యతలను నిర్వర్తించేందుకు అనుమతివ్వాలి. ప్రభుత్వం ఎప్పుడు సుప్రీం కోర్టు తీర్పులను గౌరవించింది. అయితే సుప్రీం కోర్టు భిన్న దృక్పథాన్ని తీసుకున్నప్పటికీ, ప్రజల ఆశలకు ఒక రూపాదివ్వడంలో వెనుకాడం అని శ్రీ గోఖలే పేర్కొన్నారు.

సార్వభౌమాధికారంగల పార్లమెంటు, ప్రాథమిక హక్కులను సవరించడంలో తన అధికారమను బిలువుకోవాలి అనేవి ప్రాథమిక సమస్యలు. సభలో ఎక్కువమంది సభ్యులు ఈ చర్యను బలపరచినందుకు అభినందనలు తెలియచేశారు.

సవరణ బిల్లును ప్రజాభిప్రాయానికి, సుప్రీంకోర్టు అభిప్రాయానికి పంపిందానికి వాడ్ పాయ్ సూచనలు పరస్పర విరుద్ధమైనవని శ్రీ గోఖలే అన్నారు. శ్రీ వాజ్‌పాయ్ డిమాండ్లు "కన్నీటితుడుపు" ప్రాథమిక సమస్యలుండి ప్రశ్నకు తప్పుకోవడం అని అన్నాడు.

ప్రజలలో అసహనం పెరుగుతున్నది. కాలం తక్కువగా వున్నది అని అన్నారు.

సంగావది పొంగు

పాట్నా, ఆగస్టు 4

పాట్నా దగ్గర గంగానది మట్టం నేటి ఉదయం 10 గంటలకు ప్రమాదస్థాయికి 5 అంటీ మీటర్ల క్రిందనున్నది. సాయంత్రానికి నది మట్టం ప్రమాదస్థాయికి చేరుకోగలదని అధికార్లు తెలిపారు.

ముజిబుర్‌కు పాక్ మరణశిక్ష విధించే యత్నంపట్ల లోక్‌సభలో ఆగ్రహావేశాలు

బంగ్లాబంధు విడుదలకై తీర్మానం చేయాలని శ్రీ యస్. యం. బెనర్జీ డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 4

బంగ్లాదేశ్ ఏకైక నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు పాక్ సైనిక ముఠా మరణ శిక్ష విధించే ప్రయత్నాన్ని గురించి నేడు లోక్‌సభలో అన్ని పక్షాలవారు తీవ్ర ఆందోళన ప్రకటించారు.

ముజిబుర్‌ను విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేస్తూ సభ తీర్మానించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ డిమాండ్ చేశారు. సభలో 15 నిమిషాలపాటు గందరగోళం ఏర్పడింది.

రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రాం సభ్యుల ఆందోళనలో తానుకూడా పాలు పంచుకుంటున్నానని తెలిపారు. సభ ఎంత ఆగ్రహానికి లోనవుతున్నదో ప్రభుత్వంకూడా అంతకన్నా ఎక్కువగానే వున్నదని శ్రీ జగజీవన్‌రాం చెప్పారు.

శ్రీ జగజీవన్‌రాం ప్రకటన పట్ల సభలో అన్ని పక్షాల సభ్యులూ హర్షం వ్యక్తపరిచారు.

షేక్ ముజిబుర్ రహ్మాన్‌కు శిక్షవిధించేందుకు పాకిస్తాన్ జైలుముఠా జరిపిస్తున్న ప్రయత్నాలపై ఒక ప్రకటన చేయాల్సిందిగా పి. యస్. పి. సభ్యులు శ్రీ సమర్ గుహ ఇతర ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేసిన అనంతరం రక్షణ మంత్రి పై ప్రకటన చేశారు.

మొదట స్పీకర్ శ్రీ ధిల్లాన్ ఈ అంశం నోటి ఎదురుగా తేరుచూ వాగ్వివాదం జరగా శ్రీ సమర్ గుహ సభ్యులు నిరసనగా లేచి నిలబడి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

ఒకదశలో శ్రీ సమర్‌గుహ తన ప్రశ్నకు అనుమతించకపోవడాన్ని చేస్తానని చెప్పారు. కమ్యూనిస్టు సభ్యులు శ్రీ హరేన్ ముఖర్జీ సభ్యుల అభిప్రాయాలను ప్రభుత్వం కూడా గమనించాలని డిమాండ్ చేశారు.

శ్రీ వాజ్‌పాయ్ మాట్లాడుతూ జనసంఘ్ సభ్యులు ఇతర సభ్యులు కూడా ఈ విషయంపై ప్రకటన చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరవలసిందని స్పీకరుకు విజ్ఞప్తి చేశారు.

టుంకూ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

తూర్పుబెంగాల్ పరిస్థితులపై అంతర్జాతీయ ప్రతినిధుల్ని పిలవమంటారని పిలిపించిన మాజీ ప్రధాని శ్రీ టుంకూ అబ్దుల్ రహ్మాన్ నేడిక్కడి ప్రధాని శ్రీమతి గాంధీకి మాటిచ్చారు.

ప్రధాని శ్రీమతి గాంధీతో అయన 45 నిమిషాలపాటు సమావేశమయ్యారు. అంతర్జాతీయ పరిశీలకులంటే తన అభిప్రాయాలు బహిరంగపరచలేదు. వారి సమావేశాలు మొత్తం అన్ని అంతర్జాతీయ సంస్థలమధ్య జరుగుతాయి. అందరి సమక్షంకూడా కలుసుకోవచ్చు అన్నాడు.

కిర్బ్యయిలా తిరిగివస్తూ మెక్సికోలో విలేకరులతో టుంకూ అంతర్జాతీయ సంస్థలు పాకిస్థాన్ వ్యవహారపై స్పష్టకలవాడికో జరుగుతాయి అన్నారు.

భద్రతా దళాల రక్షణదిట్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 4

లాహోర్‌లో భారత విమానం బలవంతంగా దిగ్బంధించడం తర్వాత కీలకమయిన ప్రాంతాల్లో భద్రతా దళాలు, పోలీసులు గస్తీ తిరుగుతున్నారు. పౌరవిమానాల కదలికలు జరిగిన తరువాత ఈ విషయం విలేకరులతో మాట్లాడుతూ శ్రీ ఫఖ్రుద్దీన్ అలీ అహ్మద్ తెలిపారు.

చైనాతో సంబంధాలకు భారత్ ప్రయత్నాలు

స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4

భారత్-చైనాల మధ్య సంబంధాలను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తుందని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలకి యీ విషయంలో ప్రభుత్వం మొండి వైఖరిని అవలంబించదని మంత్రి అన్నారు. చైనా అనుకూలమైన వైఖరిని ప్రదర్శిస్తే, సంబంధాలను మెరుగుపరచుకునే పరిస్థితి అను సృష్టించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా వున్నదన్నారు.

మార్కిస్టు సభ్యుడు శ్రీ తిరువేగడ్ ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

బంగ్లాదేశ్ పోరాటంవల్ల చైనా వైఖరి పరిణామం జరిగినదని, దానిని ఖండించవలసిందేనని శ్రీ హెచ్ అన్నారు. చైనా ప్రభుత్వం అనుసరిస్తున్న యీ వైఖరివల్ల సంబంధాలు మెరుగుపరచుకోవటంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తున్నదని కొంతమంది భావిస్తున్నారని శ్రీ ఘోష్ పేర్కొన్నారు.

అమెరికా-చైనాల సంబంధాలు మెరుగు పరచుకోవాలని భావిస్తున్న దృష్ట్యా భారత్ కూడా చైనాతో సంబంధాలు మెరుగుపరచుకోవలసి వస్తుందేగాని అది ప్రశ్నించారు.

రాజమండ్రిప్రాంతంలో నాట్లు పడని స్థితి

అనావృష్టి ఫలితంగా

రాజమండ్రి, ఆగస్టు 4

రాజమండ్రి తాలూకాలో అనావృష్టివల్ల నారుమళ్ళు పూర్తిగా ఎండిపోయాయి. అందువల్ల రైతులు నాట్లు వేయలేని రాజమండ్రి తాలూకా ఎరువు ప్రాంతాలలో వర్యటించి వచ్చిన శాసనసభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు నేడిక్కడ తెలియచేశారు.

వర్షాలు ఎకరసోపటంలో రైతులు పిచారగ్రస్తులై వున్నారని ఆయనన్నారు.

తక్కువ రుణాలు, ఎక్కువ ఇబ్బందులు విధుపు చేయాలని శ్రీ సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రెండవపంటను అవసరమైన ఎరువులను కొనుగోలు చేసుకోవడానికి రైతులకు అవసరమయిన లంబ్‌సమ్ రుణాలు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రి తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి, వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించవలసిందిగా శ్రీ సుబ్బారావు ప్రభుత్వాన్ని కోరారు.

సుప్రీంకోర్టులో తమిళనాడుచే సూట్

న్యూఢిల్లీ, ఆగస్టు 4

కావేరీ నదీజలాల వివాదంపై తమిళనాడు ప్రభుత్వం నేడు సుప్రీంకోర్టులో సూట్ దాఖలుచేసింది.

కేంద్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈసూట్ దాఖలు చేయబడింది

మార్క్సిస్టుపార్టీతో ఎం.ఎల్.ఏ శ్రీ రజబలి తెగతెంపులు

750 మంది సభ్యులతో సహా

ఖమ్మం, ఆగస్టు 3

మార్క్సిస్టుపార్టీ శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ రజబలి యీరోజు తమ పార్టీతో తెగతెంపులు చేసుకుని కొత్త పార్టీని ఏర్పాటుచేశారు. ఈ పార్టీకి 'ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు కమిటీ' అని పేరుపెట్టారు. శ్రీ రజబలి నాయకత్వాన 750మంది సభ్యులు, 25 మంది గ్రామ సర్పంచ్‌లు ఇందులో చేరారు.

శ్రీ రజబలి నాయకత్వాన 750 మంది మార్క్సిస్టుపార్టీ సభ్యులు నేడు రోజు అన్నపాలెం గ్రామంలో సమావేశమై మార్క్సిస్టు పార్టీలో తమకు ఎలాంటి సంబంధంలేదని తీర్మానించారు. ఈ సమావేశానికి 46 మంది గ్రామ పంచాయితీ సభ్యులు వచ్చారు. వారిలో 25 మంది గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు ఉన్నారు.

ఈసమావేశంలోనే శ్రీ మహమ్మద్ రజబలిని "ఖమ్మంతాలూకా కమ్యూనిస్టుకమిటీ" కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీ యాతలు కార్యాధ్యక్షుడు, వి. రాధకొటయ్య, రాయపూడి నాగేశ్వర్రావు, వంగవీటి హాలీ నీకయ్య, ఎర్రమల్లు నాగేశ్వర్రావు, జానా మెకపేశ్వర్రావు, వి. సూర్యనారాయణ, తమ్మారు పర్వతం, షేక్ బాబాజాన్, తమ్మారు సత్యం, షేక్ బాబాజాన్, నారాయణ, వి. వెంకయ్యలు ఎన్నికయ్యారు.

ఆగస్టు 7 వ తేదీన ఖమ్మంలో విస్తృత ఎత్తున ఆగస్టు ఇరవైవారి ఉద్యమం జరపాలని ఈ సమావేశం తీర్మానించింది.

పాలెం గ్రామంలో జరిగిన ఖమ్మం తాలూకా కమ్యూనిస్టు కమిటీ నిర్ణయించిన.

తవుల అరెస్టుపై వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరణ

హైదరాబాదు, ఆగస్టు 4

సోమవారంనాడు ముగ్గురు దిగంబర కవుల్ని అరెస్టు చెయ్యడంపై కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భాలసుబ్రహ్మణ్యం, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వాసిలాల గోపాలకృష్ణయ్య ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానానికి స్పీకరు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో అనుమతి నిరాకరించారు.

శ్రీయుతులు నిరిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండరాజు(ఇవివారికంటం పేర్లు)ల అరెస్టుపై నిన్న ఈ తీర్మానం ప్రవేశపెట్టడమే సంగతి పాఠకులకు విదితమే.

హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు వీరి అరెస్టుల వార్తను ధృవీకరించారు.

పి. డి చట్టం నిబంధనల ప్రకారం అరెస్టు చేసిన అనంతరం అయిదురోజులలోగా వారికి కారణాలను తెలపడం జరుగుతుందని, వారిని అరెస్టుచేసిన 30 రోజులలోగా అధ్యయనానికి బోర్డుకు వారి కేసులను నివేదించడం జరుగుతుందని హోంమంత్రి చెప్పారు.

ఇవి ప్రకటనా స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వం నిరోధిస్తున్నదని ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

మంత్రి మాట్లాడుతూ వారి అభిప్రాయాలు సరిమితులలో ఉండాలనీ, అవి శాంతిభద్రతల పరిస్థితికి భంగం కలిగించేవిగా ఉండ కూడదనీ అన్నారు.

తాజా వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 4

ఇరవై నాలుగవ రాజ్యాంగ సవరణబిల్లును నేడు లోక్‌సభ 384-28 ఓట్లతో ఆమోదించింది.

10నుండి 18ఎకరాలమేరకు భూగరిష్ఠపరిమితి

కేంద్ర భూసంస్కరణల కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, ఆగస్టు 4

కుటుంబ ప్రాతిపదికగా 10 నుండి 18 ఎకరాలలోపులో మాగాణి పరిమితి విధించాలని కేంద్ర భూ సంస్కరణల కమిటీ సిఫార్సు చేసింది.

ఒకేరకమయిన మాగాణి పరిమితి చట్టాలు చేయడమనే కొన్ని విస్తృత అదేశక సూత్రాలను కమిటీ సూచించింది.

కమిటీ సిఫార్సులను నేడుపార్లమెంటులో ప్రకటించారు. ఈ సిఫార్సులను సూత్రమై సంతత్వరలో అమలు ఎరపరాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం విజ్ఞప్తి చేస్తున్నదని వ్యవసాయ స్టేట్ మంత్రి శ్రీ పంతే రాజ్యసభలో తెలిపారు.

కుటుంబానికి నిర్వచనం

ఆ కమిటీ సిఫారసులిలా వున్నాయి.

1. కుటుంబానికి మొత్తంగా పరిమితి విధింపు అమలుచేయాలి. అంటే "భర్త, భార్య, మైనరు పిల్లలతో కలిసి ఒక కుటుంబం అనే నిర్వచనం ప్రాతిపదికగా పై విధింపు జరగాలి.

2. ఒకగ్రామ సభ్యులకు మించిన సమీప ప్రాంతానికి అదనపు భూమి ఇవ్వాలి. ఒకగ్రామ సంఖ్య దాటిన తర్వాత సభ్యులకు తగ్గభూమి కేటాయించాలి. అయితే ఈ కేటాయించిన భూమి కుటుంబానికి కలిగిన పరిమితికి రెండింతలు కంటే మించరాదు.

3. పరిమితిని 10 నుండి 18 ఎకరాలలోపున విధించాలి. క్రాంతంగా నీటి వనరుగల భూములకు, రెండు "పంటలు పండే నీటి వసతిగల భూమికి ఈ పరిమితిని వర్తింపచేయాలి.

భూమిపరిస్థితులు, దాని ఉత్పాదకశక్తి పరంగా స్థానికంగా మారుతాయి. వివిధ రాష్ట్రాలలో రకరకాలుగా ఉంటాయి. కొన్ని సందర్భాలలో ఒకేరాష్ట్రంలో వేరుగా ఉంటాయి. అందువలన దేశం మొత్తానికి ఒకే పరిమితి విధించేకంటే ఈ విధింపును నిర్దిష్ట పరిధిలో మాత్రం తెలపాలని కమిటీ భావించింది.

డైరెక్టర్ల బోర్డుకు కార్మిక ప్రతినిధుల ఎన్నిక

అనంతపురం, ఆగస్టు 3

ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న తిరుమలాయిల్ రబ్బర్ పర్యవేక్షణ సంస్థ డైరెక్టర్ బోర్డుకు కార్మిక ప్రతినిధులు, సిబ్బంది ప్రతినిధులు ఎన్నికయ్యారు.

ఎన్నికైన సభ్యులలో శ్రీయుతులు కరుణాకరన్ (ఎ. ఐ. టి. యు. సి.), తుంగనేత నాథ్ (యు. టి. యు. సి.), ఎర్రుబాబన్ (సి. ఐ. టి. యు.) ఉన్నారు.

ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న సంస్థల పై కార్మిక సోదరులకు కార్మికులకు ఉత్పత్తిలోనూ పాలనలోనూ పాలుపంచడం విధితమే.

భూస్వామిచే పాలేరుహత్య

మందపేట, ఆగస్టు 4

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురం గ్రామంలో స్థానిక భూస్వామి రాజాగారు పట్టుబడిపోయిన యిదేనట గవిరాజు అనే తన పాలేరును తీవ్రంగా కొట్టగా, గవిరాజు మరణించాడు.

కాని గవిరాజు కిరసనాయిల్ పోసి, ఎండిపోయి పట్టు ఒక బక్క పుష్టిగలిగి. శవాన్ని దహనం చేయడానికి ప్రయత్నించారు.

కాని చుట్టుపక్కలవారు పోలీసులకు సమాచారం పంపారు. పోలీసు మార్గంలో శవాన్ని పోస్టు మార్టంగా పంపారు. పోస్టుమార్టంలో శవానికి చెప్పలు తగిలినట్లు బయటపడినట్లు తెలుస్తోంది.

భూస్వామి తన్నా అమ్మవారి పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

ఎన్నికలకుంటలో ప్రధానమంత్రి పోటీచేస్తున్నట్లు తెలుసుకొని వి. వి. గిరి ఈ రోజు నామినేషన్ వేయడానికి బయలుదేరి భూస్వామిపై కేసులు తీసివేయకపోతే నేనేగా యిరవలసి వస్తుందని కోరుతోంది.

గోల్డ్ సుబ్బమ్మ అనే ఆయన దాదాపుగా పెద్ద భూపాయలు అప్పుతీసుకున్నాడు. అతడి దివాలాతీసి, అప్పు బాగా గడిచి పాలేరుగా పనిచేస్తున్నాడు. అప్పు తీర్చమని ఒత్తిడి చేయడంతో ఆ పాలేరు గవిరాజు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలుస్తోంది.

తీవ్ర భూసంస్కరణలపై చిత్తశుద్ధిలేని ప్రకటనలు

శాసనసభలో కమ్యూనిస్టు పక్ష ఉపనాయకులు గోవిందరావు విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 4

భూస్వాములు చేతిలో కేంద్రీకృతమయిన భూమికి విముక్తి కలిగించకుండా, తీవ్రమైన భూసంస్కరణలు చేయకుండా బలహీన వర్గాలు, సోషలిజం అని కబుర్లు వల్లిస్తుంటే ప్రయోజనమేమి వుంటుంది యీ రోజు శాసనసభలో కమ్యూనిస్టుపక్ష ఉప నాయకులు శ్రీ గోవిందరావు విమర్శించారు.

బడ్జెటుపై చర్చలో పాల్గొంటూ, ప్రభుత్వం 21 సంవత్సరాలుగా అనుసరిస్తున్న పెట్టుబడిదారీవంతా ప్రస్తుత దుస్థితికి దేశాన్ని తెచ్చి, ఆర్థిక సంక్షోభానికి దారితీసిందని విమర్శించారు.

కాంగ్రెసు ప్రభుత్వం భూస్వాముల అస్తులను రక్షణ కల్పిస్తూ భూకామందులు ప్రభుత్వంగా తయారయినారని, భూమి విలువ తగ్గిపోవుతుందీ. నేటివరకు మన ఆర్థిక పరిస్థితిని ఒక పద్ధతిగా పెనక్కు తిరిగి సమీక్షించుకుంటే పెట్టుబడిదారీ పంథా పరిణామాలన్నవి 'కనిపిస్తాయని అన్నారు.

నాటికి పెరుగుతున్న నిరుద్యోగం, పేదరిక పెరుగుదల, కొందరి చేతిలో కేంద్రీకృతమవుతున్న సంపద ఆర్థిక సంక్షోభానికి చిహ్నమని పేర్కొన్నారు.

ఈ బడ్జెటు ప్రతిపత్తి లక్ష్యసంపన్నమైనది పెద్ద పీట్టా, ఎన్నికల అవస్థాపాలుగా తయారు చేశారని విమర్శించారు. ఆర్థిక పరిస్థితి సంక్షోభకరంగా వున్నట్లు పరిపాలకులలో పేర్కొనబడిందని, ఈ నిజమే కదు. బడ్జెటులో వాస్తవ పరిస్థితి దృష్టిలో వుంచుకొని తయారు చేసినదిగా అన్నారు.

శ్రీరామరాంజల్లు గారివికి ఇచ్చిన మాట

(మిగతా 3 వ పేజీలో)

బంజరుభూముల పంపిణీ కమిటీల బూటకం

శాసనసభలో విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 4

గ్రామ, తాలూకా, జిల్లా స్థాయిలో ఇంకుడు భూముల పంపిణీకి కమిటీలు అసలు పనిచేయడంలేదని, కొన్ని పంచాయతీలలో సభ్యులకు తెలియకుండానే కమిటీలు సమావేశం అయినట్లుగా మినిట్స్ అదికారులే సృష్టించి దాని పంచకాలు చేసుకొని తమకిష్టమయిన వారికి ఇంజరుభూములు పంచుతున్నారని నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్‌పార్టీ సభ్యులతోపాటు ఎలుపు ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

శ్రీ కె. బుచ్చిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ రెవిన్యూమంత్రి శ్రీ కొత్త రెడ్డి తిమ్మారెడ్డి ఇంకుడు భూముల పంపిణీ గురించి కమిటీలు సక్రమంగా ఎలివేస్తున్నాయని, ఏ ఏ జిల్లాలలో ఎన్నిదెమ్మలు పంపిణీలు జరిపింది. చదవడం ప్రారంభించగా పలువురు సభ్యులు ఇవి అంతా అబద్ధమని, అసలు కూడా అట్టి కమిటీలలో సభ్యులుగా వున్నామని, అయితే ఎప్పుడూ సమావేశం కాలేదని, ప్రశ్నించి వద్దని తిరిగింపారు.

ఈ ప్రశ్న శాసనసభముందు జరిగి 24 వ తేదీకి వచ్చింది. నేడు అయిన సమావేశం సభ్యులను అంచనేయనందుకు స్పీకర్ అసంతృప్తి వ్యక్తపరచడంవల్ల నేటికి వాయిదా వేశారు. నేడు

(మిగతా 3 వ పేజీలో)

పాక్‌కు అమెరికా ఆర్థిక సాయం నిలిపివేత

అమెరికా ప్రతినిధుల సమావేశం తీర్మానం

వాషింగ్టన్, ఆగస్టు 4

పాకిస్తాన్ సాయంకై అమెరికా కేటాయించిన మొత్తం 882 కోట్ల 75 లక్షలరూపాయలు (46½ కోట్ల డాలర్లు) తూర్పు బెంగాలీ శరణార్థుల సమస్య పరిష్కరించనంతవరకే నిర్వర్తించ అవ్వకుండా వాయిదా వేస్తూ అమెరికా ప్రతినిధుల సభ తీర్మానించింది.

భారతకు లక్షలాది శరణార్థులు వస్తున్నందున ఏర్పడిన పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ప్రకటించింది.

భారత ప్రతినిధివర్గం ఖాట్మండ్ రాక

ఖాట్మండ్, ఆగస్టు 4

భారత్, నేపాల్ మధ్యనున్న వ్యాపార సమస్యలపై చర్చించడానికి వి. వి. గిరి నేతృత్వంలో ఖాట్మండ్ వచ్చిన భారత ప్రతినిధి వర్గం నేడిక్కడకు చేరుకుంది.

వెనకటి అదికారులతో ఈ ప్రతినిధివర్గం చేసే చర్చలకు ప్రాధాన్యతనివ్వవలసి వుంది.

గత పంటప్రకారం డిసెంబరులో మోగిన ఎకపక్షంగా తుర్కిపోయి భర్తలు కలుగజేసే సమస్యలే ముంచి. వర్షాలు తగ్గి అంగీకారం అనేక ప్రయత్నాలు చేయవలసిందిగా.

అనురాగానికి ప్రతిరూపమైన
తండ్రి మూతుల్లమధ్యగ్రాలూ—
సంపాలు పట్టుదలలూ
ఉదయకవ్యదయాలలోవ్వగలూ—
కరుణదపూరితమైన పచ్చివాలతో
ఇందిన చిత్రం
అనూరాధ
అనురాధ ఆర్థి పొడక్షన్సు సమర్పణ

తూర్పు జర్మనీకి పూర్తి దౌత్యస్థాయిగుర్తింపు కైవిజ్ఞప్తి

117 మంది ఒరిస్సా శాసన సభ్యులచే

భువనేశ్వర్, ఆగస్టు 3

తూర్పు జర్మనీని పూర్తి దౌత్యస్థాయిలో గుర్తించాలని ఒరిస్సా శాసన సభలోని అన్ని పక్షాలకుచెందిన 117 మంది సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి విన్న విజ్ఞప్తిచేశారు. ఒరిస్సా శాసనసభలో మొత్తం 136 మంది సభ్యులు వున్నారు.

ప్రధానమంత్రికి పై విధంగా విజ్ఞప్తి చేసిన వారిలో కాంగ్రెసు, స్వతంత్ర, ఉత్కళ్‌కాంగ్రెసు, సి. యస్. పి. కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ, జార్ఖండ్‌పార్టీ సభ్యులు వున్నారు.

ఈ పార్టీలకు చెందిన శాసనసభ్యులంతా విన్న సమావేశమై రాష్ట్ర శాసనసభ శాలువారు ధారన్ - తూర్పుజర్మనీల స్నేహ పరంపరమీద్ని ఏర్పాటు చేశారు.

రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ నీలమణి రౌతరాయని ఈ సంఘం అధ్యక్షునిగా ఎన్నిక చేశారు.

సమావేశానికి హాజరైన వారిలో కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీ నాయకులు శ్రీనివాసుక్ ఆచార్య, సి. యస్. పి. నాయకులు శ్రీ బంకా బిహారీ దాస్, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ మహాపాత్రాలు వున్నారు.

పశ్చిమ బెంగాల్లో విద్యార్థుల సమ్మె

బంగ్లాదేశ్‌ను గుర్తించాలని

కలకత్తా, ఆగస్టు 3

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలని, శరణార్థులకు సైనిక శిక్షణ యివ్వాలని డిమాండ్ చేస్తూ పశ్చిమ బెంగాల్ అంతటా నేడు సమ్మె చేశారు. విద్యార్థుల సమ్మెలవల్ల రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో సహా మొత్తం విద్యాసంస్థల నన్నింటిని మూసివేయడం జరిగింది. కలకత్తా వక్ష విద్యార్థి సంఘాలు ఈ సమ్మెకు పిలుపు యిచ్చాయి.

ఖాళీ పాల సీసాల, పాలకార్డులధర పెంపు

విజయవాడ, ఆగస్టు 3

ఖాళీ పాలసీసాలు, పాలకార్డుల అమ్మకంపై, అమ్మకంపన్ను చెల్లించవలసిన దృష్ట్యా ఖాళీపాలసీసాల, పాలకార్డుల ధరేదును క్రింది విధంగా పెంచినట్లు, విజయవాడ పాలపాడి పారిశ్రామిక సహకార సంఘం మేనేజరు శ్రీ కె. రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ధరలు వెంటనే అమలులోకివస్తాయి.

ఈ ధరలు విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం, ఏలూరు, తెనాలి, మంగళగిరి, గుడివాడ, పట్టణాలకు మాత్రమే వర్తిస్తాయి.

ప్రస్తుతం రు. 0.75 పైసలకు అమ్ముతున్న ఖాళీపాలసీసా ధరను రు 0.3 పైసల అమ్మకం పన్నుతో కలిసి రు 0.78 పైసలకు పెంచారు. అలాగే రు 0.50 పైసలకు అమ్ముతున్న పాలకార్డు ధరను రు 0.02 పైసలు అమ్మకం పన్నుతో కలిసి రు 0.52 పైసలకు పెంచారు.

ఒకే వ్యాయం రెండు పాలకార్డులను తీసుకున్నట్లయితే అమ్మకం పన్ను రు 0.03 పైసలతోసహా రు 1.03 పైసలు చెల్లించాలి.

రాజ్యాంగ సవరణ బిల్లుల ప్రతిపాదన, ప్రజావిజయం

లోక్‌సభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 3

ఇటీవల మధ్యంతర ఎన్నికల్లో అభివృద్ధి నిరోధకులను తుడిచిపెట్టిన ప్రజల విజయమే నేటి రాజ్యాంగ సవరణ బిల్లుల ప్రతిపాదన అని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా నేడు లోక్‌సభలో అన్నారు.

రాజ్యాంగ సవరణ బిల్లులపై చర్చలో ఆయన పాల్గొన్నారు. గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే ఈ సమస్యను దేశం ముందుంచిన కీర్తిశేషులు నాథ్‌పాయ్‌కు ఆయన జోహార్లర్పించారు.

ఈ సమస్య తీవ్రతను అధికారంలోవున్న పార్టీ అనుసరించి గుర్తించలేదు. పైగా నాథ్‌పాయ్ బిల్లు ఎట్లా జాప్యం చేసే వైఖరి తీసుకుంది. ఈ పవరణలను ప్రతిబంధకంగా సుప్రీంకోర్టు కంటే ప్రధానంగా ఎన్నికలకుముందున్న కాంగ్రెస్ పార్టీలో ఒక వర్గం కారణమన్నారు.

ప్రస్తుతం ఈ చర్య అనంతరం. దోపిడీ వర్గాలు, స్వార్థపరశక్తులు శక్తిని అరికట్టి ఎన్నికల్లో ప్రజల కిచ్చిన వాగ్దానాల అమలుకు అధికారపార్టి సత్వరమే పూనుకోవాలన్నారు. అయితే కాంగ్రెస్ పార్టి ఇంతవరకు తీసికున్న కర్యలు చూస్తే ప్రజల్లో విరుత్సాహం కలగుతున్నదన్నారు. ఉదాహరణకు గుప్త నిరోధక చట్టం బిల్లుని కొట్టిన రాయిలా ఎడిఉంది.

రాజ్యాంగంలోనే అనేకవైరుధ్యాలున్నాయి ముఖ్యంగా ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఈ వైరుధ్యాలు స్పష్టంగా కనబడుతున్నాయి. ఒక్కవర్గం 90 శాతం మంది ప్రజానీకానికి హక్కులన్నీ తిరస్కరించబడగా కేవలం 10 శాతం మంది మాత్రం "ప్రాథమిక హక్కులు"ను భుక్తం చేసుకోవడాన్ని కొనసాగిస్తారు

అయితే ఆదేశిక సూత్రాలకు సంబంధించి చట్టం చేయడానికి కాంగ్రెసు పార్టికి ఇంత కాలం అడ్డుగా నిలిచిందెవరు? అని ఆయన ప్రశ్నించారు

మైనారిటీల భయాలు

అయితే ఈ చర్యవల్ల మైనారిటీవర్గాలలో అనవసరంగా కొన్ని భయాలు రేకెత్తాయి. వీటిని తొలగించడానికి నోటీసూలు కాక చట్టాలుచేసి. వారిహక్కులను మరింత బలపరిచి భయాలను తొలగించ అన్నారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో ప్రథమ కర్తగా విదేశీ నూనె కంపెనీలను జాతీయం చేయాలని శ్రీ ఇంద్రజిత్ గుప్తా డిమాండ్ చేశారు.

వ్యక్తి స్వాతంత్ర్యాన్ని పార్లమెంటు కాపాడాలని మార్క్సిస్టు పక్ష నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు.

అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛ, సంఘాలు ఏర్పరచుకునే హక్కులను భంగకరంగా పార్లమెంటు వర్తించరాదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ అన్నారు.

బిల్లుల ప్రవేశంపట్ల కాంగ్రెస్ సభ్యులంతా హర్షం ప్రకటించారు.

రాజ్యాంగంలో వైరుధ్యాలతో కూడినదనీ, దీన్ని తుంగలో తొక్కాలనీ శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు. రాజ్యాంగాన్ని సవరించి చట్టాలుచేసి వాటిని అమలుపరిచినపుడే లక్ష్య సాధన సాధ్యమన్నారు.

రాజ్యాంగాన్ని సవరించవలసింది సుప్రీంకోర్టుకాదనీ, ఆ అధికారం పార్లమెంటుదేనని శ్రీ జగన్నాథరావు (కాంగ్రెస్ ఒరిస్సా) అన్నారు.

ఆస్తిహక్కు ప్రాథమిక హక్కుగాఉండరాదని శ్రీ లవిజీబాబారి (ఆర్. యస్. పి. బెంగాల్) అన్నారు.

గోలక్‌నాథ్ కేసులో ప్రజలు, ప్రజాప్రతినిధుల సార్వభౌమాధికారాన్ని సుప్రీం కోర్టు నవాలు చేసింది. ఈ అధికారాన్ని ప్రస్తుత బిల్లులు సమర్థిస్తున్నాయి అని శ్రీ ఆర్. కె. కృష్ణ (కాంగ్రెస్ యు. పి.) అన్నారు.

శ్రీ రే ప్రసంగం

"ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అత్యున్నతమైన సార్వభౌమాధికారసంస్థ. ఈ సంస్థను అతీతంగా న్యాయశాఖ ఉండజాలదు" అని మంత్రి శ్రీ సిద్ధార్థశంకర్ రే అన్నారు.

బిల్లులపై చర్చలో పాల్గొంటూ రాజ్యాంగాన్ని తన్నుయున్నట్టుగా వివరించి చెప్పడమే కోర్టులని అన్నారు

ప్రజలకు చేయబడిన వాగ్దానాల మేరకు ఈ చట్టం చేస్తున్నందుకు గర్విస్తున్నాం. ప్రాథమిక హక్కుల సమతుల్యత పార్లమెంటుకు అధికారం ఉండితీరాలి. దీన్ని ప్రజలు హర్షిస్తారని శ్రీ కె. సి. స్తారని దృఢవిశ్వాసం" అన్నారు.

"మన పార్లమెంటు అత్యున్నతమైంది. అది దేవతాలా అలాగే ఉండాలి" (పెద్ద నవ్వులు హర్షధ్వానాలు.)

గోలక్‌నాథ్ కేసులో తీర్పునిస్తూ పార్లమెంటు వ్యవహరించిన హక్కులను అణచివేయడానికి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని రాష్ట్రపతి నడపకి చేశారు అన్నారు.

కోర్టుల్ని మేము గౌరవిస్తాం. కాని వారి చేతుల్లో చేస్తే రాజ్యాంగాధికారాల ద్వారా కోర్టుల్ని దారిలో పెట్టాల్సి వుంది అన్నారు.

సమావేశం నుండి బాకౌట్ చేయడం ద్వారా జనసంఘ్ భారత ప్రజలకు న్యాయపరిపాలనపట్ల తమ నిబద్ధతను చాటిచెప్పారు.

విశాఖ రేవులో సరకుల రవాణా తగ్గుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 3

విశాఖపట్నం రేవులో రవాణా దాగాపడి పోయిందని తెలియజేస్తూ, ఇది పోర్టుడాక్ కార్మిక బోర్డును కార్మికులకు బాగా అందోళన కల్గిస్తున్నది. ఆహార పదార్థాల రవాణా 1970-71లో బాగా పడిపోయింది.

ఈ సంవత్సరం మొదటి మూడు నెలల్లోను ఆహార పదార్థాల రవాణా 22879 టన్నులకు పడిపోయింది. గత సంవత్సరంలో ఇదే కాలంలో 827733 టన్నులుండి. 1969-70 తో పోలిస్తే 70-71 లో ఎదుపుల రవాణా 39 వేల టన్నులు తగ్గిపోయింది. ఇంకా తగ్గిపోతున్నదికూడా.

అలాగే మాంగనీసు, క్రోము ముడి పదార్థాలు. సరకుల నౌకల్నుండి దింపడం, ఎత్తడం కూడా బాగా తగ్గిపోయింది. 1970-71 లో 1 లక్ష 90 వేల 288 టన్నులు దుక్కి ఇనుము మాత్రమే ఈ రేవులో నౌకలకు ఎత్తడం దింపడం జరిగింది. గత సంవత్సరంలో 2 లక్షల 45 వేల 729 టన్నులు దుక్కి ఇనుము రవాణా జరిగింది.

దుక్కి ఇనుము రవాణా ఇంకా 10 వేల 9 వందల 89 టన్నుల మేరకుతగ్గిపోయింది.

ఇనుము, ఉక్కు ఎగుమతులు 1969-70లో 1 లక్ష 97 వేల 771 టన్నులుండగా అది 70-71 లో 1 లక్ష 71 వేల 930 టన్నులకు తగ్గిపోయింది

నౌకలద్వారా జరిగే ఇతర సరకుల ఎగుమతులుకూడా బాగా తగ్గిపోయాయి. సున్నపురాయి. ఉపరిక, కాంగ్రెస్‌కాయ్య వంటివి అయిల్ కేక్, ధాన్యంపొట్టు వగైరాల ఎగుమతులుకూడా పడిపోయాయి.

రేవుకార్మికులకు ఇప్పుడు సరియైన పని లేక చాలా అవస్థపడుతున్నారు. విశాఖపట్నం రేవు కార్మికులలో అతి పెద్ద మందైన కార్మికులకు 1971 జూన్ నెల మిత్తంపై మూడు రోజుల నుండి 10 రోజుల వరకు మాత్రమే పని లభించింది, విశాఖపట్నం రేవులో పని పరిస్థితి ఈ విధంగా ఉండగా విశాఖ రేవుకు వచ్చే 'సర్వర్' తదితర ఎగుమతులను ఇతర రేవులకు పంపుతున్నట్లు సమిహితవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ప్రధాన రేవులపై కమిషన్ నియమించిన నివేదిక 1970 జులై 21 న ప్రభుత్వానికి అందిందనీ, దానిపై సవివరంగా పరిశీలన జరుగుతున్నదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల, షిప్పింగ్ రవాణా మంత్రి శ్రీరాజ బహదూర్ విన్న రాజ్యసభలో తెలిపారు.

విజయవాడలో స్కూటర్ల ఫ్యాక్టరీ

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద, ఆగస్టు 4

విజయవాడలో 3.15 కోట్ల రూపాయలతో ఒక స్కూటర్ ఫ్యాక్టరీని స్థాపించడానికి 1970 అక్టోబరు మాసంలో శ్రీ రాజా అనబడే పి. వి. రమణయ్యకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నివ్వటం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి నేడు శాసనమండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఈ ఫ్యాక్టరీలో 2600 మంది పుష్కోగులుంటారు. సంపత్కరానికి ఈ ఫ్యాక్టరీ 2400 స్కూటర్లను తయారు చేయాలనని ముఖ్యమంత్రి తెలియ చేశారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ కేంద్ర ప్రభుత్వం పబ్లిక్‌రంగంలో ఇతరదేశాల సహకారంతో మరో స్కూటర్ ఫ్యాక్టరీని నిర్మించాలని అలోచిస్తున్నది. అయితే ఇతర దేశాలతో చర్చలు జరుపుతుంది. ఈ ఫ్యాక్టరీని ఎక్కడ స్థాపించేదీ స్థలం నిర్ణయం జరగలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

సంగమేశ్వరం పడవ ప్రమాదంలో 18 మంది మృతి

1970 వ సంవత్సరం అక్టోబరు నెల 7 వ తేదీన భవానీ నదిలో సంగమేశ్వరంవద్ద పడవ ప్రమాదంలో 18 మంది వ్యక్తులు మరణించారని. వ్యవసాయ మంత్రిగారు తెలియచేశారు. ప్రమాదం జరిగినప్పుడు పడవలో 27 మంది వున్నారు.

భవానీ నదిపై వంతెన నిర్మించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ వెంగళరావు తెలిపారు.

ఆయుర్వేద వైద్య అభివృద్ధికి కేంద్రం విజ్ఞప్తి

ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వైద్యాన్ని అభివృద్ధి చేయవలసిందిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాన్ని కోరిందని రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ ఇబ్రహీం తెలిపారు.

కవుల నిర్బంధం : శ్రీ తుమ్మల ఖండన

విజయవాడ, ఆగస్టు 4

ప్రెసిడెన్సీ డిటెన్షన్ చట్టం తమపై విధించిన శ్రీయుతులు జ్వాలాముఖి, నిఖిలేశ్వర్, చెరబండరాజులను ప్రభుత్వం అరెస్టుచేయడం గర్హనీయమని అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి శ్రీ తుమ్మల వెంకట రామయ్య ఖండించారు. అనునయించి యిలా ప్రకటించారు. విప్లవ రచయితల సంఘంలో బాధ్యతాయుతమైన స్థానాలలోవున్న వీరిని, ఎట్టి నిర్దిష్ట నేరారోపణలు లేకుండానే కేవలం సాహిత్యంలో వారు వెలిబుచ్చే అభిప్రాయాల ఆధారంగా ఇలా డిటెన్యూ చేయడం ప్రజాస్వామ్యంఅనిపించుకోదు. పానిస్టునియంతృత్వ దేశాలలో యిలాంటి వైఖరి పరిపాటి. ఇటా, ఆదే దోరణిని అనుసరించుకున్న ప్రభుత్వ వైఖరి సాహితీపరులందరిని కలవరపరచుతున్నది. ఇదివరలో కూడ విప్లవ రచయితల గ్రంథాలను నిషేధించడం. ఇప్పుడీ విధంగా రచయితలను నిర్బంధించడం సహించరానిది.

ప్రజాస్వామ్య విరుద్ధమైన ఈ చర్యను ఖండించవలసిందిగా సాహితీవులను కోరుతున్నాను. ప్రభుత్వం వీరిని వెంటనే విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

యువజన సమాఖ్య నాయకుల ఖండన

హైదరాబాద్, ఆగస్టు 2

విప్లవ రచయితల సంఘానికి చెందిన యువ కవులను అరెస్టు చేయడాన్ని ఆంధ్ర ప్రదేశ్ యువజన సమాఖ్య అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు యస్. వెంకటేశ్వర్లు, కె. ప్రతాపరెడ్డి నేడొక ప్రకటనలో ఖండించారు

తమ భావాలను వ్యక్తపరచడానికి ప్రజలున్న ప్రాథమిక హక్కులకు ఈ అరెస్టులు వ్యతిరేకమని తాము భావిస్తున్నామని అన్నారు.

వారిని వెంటనే విడుదల చేయాలని లేదా వారి అరెస్టుకు ప్రత్యేక కారణాలు చెప్తూ వుండే వారిని కోర్టు ఎదుట హాజరు పెట్టాలని ఆ ప్రకటనలో కోరారు.

పోచంపాడు

ప్రాజెక్టు వ్యయం రు. 90 కోట్లకు పెరిగే సూచన

శాసనసభలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 4

పోచంపాడుప్రాజెక్టు వ్యయం రు 90కోట్లకు పాయం అవుతుందని పెరగవచ్చునని రాష్ట్ర ఇర్రిగేషన్ మంత్రి శ్రీ కేశం సిద్ధారెడ్డి నేడు శాసనసభలో చెప్పారు.

దీనికి 30 కోట్ల రూపాయలు అవుతుందని మొదట అంచనావేశారు. ఈ ప్రాజెక్టును ప్రపంచ బ్యాంకు 29 25 కోట్ల రూపాయలు మంజూరుచేసిందనీ, ఇది బహు ఎండవర్ష ప్రణాళిక చివరకు పూర్తికావచ్చునని మంత్రి చెప్పారు.

ప్రాజెక్టు వ్యయం పెంపుకు కారణాలను మంత్రి వివరించారు. కాల్వను 70 మైళ్ళ వరకూ పొడిగించ గలిగితే 5 7 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం అభివృద్ధి చేయవచ్చు. అలాగే కాల్వను 121 మైళ్ళ వరకూ పొడిగించాలని ప్రస్తుతం భావిస్తున్నాం అన్నారు.

పరికరాల ధరలు పెరిగినందున డామ్ నిర్మాణానికి అంచనా వేసిన ఖర్చు పెరిగింది. ఈ ప్రాజెక్టుకు రు. 30 కోట్ల వ్యయాలేకా కేటాయింపుగాక అవసరంగా రు. 15 కోట్లు రాబట్టడంలో ప్రభుత్వం సఫలమయిందన్నారు.

మంత్రుల చిలక పలుకులు

హైదరాబాద్, ఆగస్టు 4

సభ్యులడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు పూర్తిగా తయారుచేసుకుని సభకు రావాల్సిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి తన మంత్రివర్గంలో సీనియర్ సభ్యులకి సలహా యిచ్చారు.

మంత్రివర్గంలో 3 వ సీనియర్‌సభ్యుడైన రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి శాసనసభలో అసుబంద ప్రశ్నలకు చెప్పుతున్న సమాధానాల పట్ల సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంజర్ల ఎంపికకి సంబంధించిన ప్రశ్నలని.

ఆ సందర్భంగా శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ తన శాఖ ఏం చెప్పిందో అదిమాత్రమే తాను సభలో చెప్పుతానని తనకు తన మంత్రిత్వశాఖపేసమాధానాన్నిచ్చిందో దాన్ని తెలుపుతున్నానని అన్నారు. మంత్రి యీ విధంగా చెప్పుతంపై సిలుపురు సభ్యులు అభ్యంతరం తెలిపారు.

సభ్యులను సంతృప్తికరమైన సమాధానాలు యివ్వడం మంత్రి బాధ్యత. తన శాఖ అధికారులు ఒక వేళ తప్పుగా సమాచారం ఇస్తే మంత్రి వారిపై చర్య తీసుకోవాలి అని సభ్యులు తెలిపారు.

ఈ సమయంలో ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకుంటూ మంత్రి అనేవారు తన శాఖ ఏం చెప్పితే అది ప్రకటించేవారు మాత్రమే కాదని తన శాఖ అందజేసిన సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి అన్నీ తెలుసుకుని పొరబాట్లుంటే సరిచేసి సభ్యులకు సరైన సమాచారం ఇవ్వటానికి వీలుగా తయారై ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

"శాసనసభ సర్వసత్తాకమైనదే" అని ముఖ్యమంత్రి అనగానే సభ్యులు హర్షం వ్యక్తపరిచారు.

గోవిందరావు విమర్శ

(1 వ పేజీ తరువాయి)

నీన్ ఫ్యాక్టరీ మూసివేసేందుకు ప్రభుత్వ విధానాలే కారణం. కాని అదే ప్రభుత్వం నిర్విరామంగా ప్రోత్సహించేందుకు రాయతీలిస్తామని చెప్పటం ఆశ్చర్యకరమని అన్నారు.

హైదరాబాద్ ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ సరఫరా చేయడం వలన విద్యుత్ రేట్లు ఎక్కువగా పెరగవలసి వచ్చిందని ప్రభుత్వం చెప్పుతున్నది. అయితే హైదరాబాద్ విద్యుత్ ఉత్పత్తి చేసే శ్రీశైలం ప్రాజెక్టు పని త్వరగా పూర్తి కానివ్వకుండా కార్మికులను రిట్రెంచ్ చేస్తున్నది. తద్విరుద్ధంగా చేస్తూ మరోవైపు ప్రభుత్వం చేస్తున్న వాదనలను అవలంబిస్తున్న విధానాలను ప్రజలు అర్థం చేసుకోగలరని అన్నారు.

జాతీయాదాయంలో 50 శాతం పైగా వ్యవసాయం నుండి అభివృద్ధి అవుతుంటే, భూమి కేంద్రీకృతం కాకుండా, తీవ్రమైన భూ సంస్కరణలు చేయడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు.

లక్షల ఎకరాల ఇండియ భూమిని పంపిణీ చేసామని ప్రభుత్వం పదే పదే కబుర్లు చెపుతున్నది. అయితే వాస్తవానికి భూస్వాములకు లభించిన భూమిఎంత, దినామి సాగు దార్లకు లభించి భూమెంత? వ్యవసాయ కార్మికులకు అభించిన భూమెంత? అందులో సాగుకు వీలైన చెంత వివరాలను తెలియ చేయాలని కోరారు.

బంజరు పంపిణీ కమిటీల బూటకం

(1 వ పేజీ తరువాయి)

రెవిన్యూ మంత్రి సుబ్బిస్త్ ప్రకటన వచనటం మొదలు పెట్టారు.

శ్రీ వానిలాల్ గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, ఒకవైపు కమిటీలు స్వతంత్రంగా పని చేస్తున్నట్లుగా మంత్రిగారు చెబుతున్నారని అయితే ఆ కమిటీలలో సభ్యులుగా వున్న శాసన సభ్యులే ఆ కమిటీలు ఏమి చేయకుండా చేస్తుందన్నారని అందుచేత యీ సమస్యను హక్కుల కమిటీకి పంపిన వారు విచారణ జరిపించగలరని అన్నారు.

ముఖ్యమంత్రి మొత్తం సమాచారంతో రావాలని మంత్రిని మందలించినతరువాత రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సవివరంగా చెప్తే తెప్పించగలరని హామీ ఇచ్చారు.

అయినప్పటికీ సభ్యులు సంతృప్తి చెందక మళ్ళీ అంతా మళ్ళీ మొదటికి వచ్చినట్లే అయింది. శ్రీ సి. వి. సుబ్బారెడ్డి జోక్యం కలిగించుకొని కమిటీలు చాలాచోట్ల సమావేశాలు జరిగిపోయాయని, అసలు పనిచేయటం లేదని, కాగితాలపై అభివృద్ధి చూపుతున్నారనీ అయినా బంజరును సమాచారం చేరించి సక్రమంగా పంచటానికి మంత్రి బాధ్యతగా చేశారు కనుక యీ ప్రశ్నను బంజరుభూమి సమస్యలపరిష్కారం కోసం ఉపయోగించాలని అన్నారు.

అయితే ఆ సమస్యను సభలో ప్రవేశపెట్టడంకు బిటన్ పొరపడ తీసుకోవాలని నిన్న కామన్స్ సభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రతిపాదనకు సమాధానంగా డగ్లస్ పై విధంగా చెప్పారు.

ఆ ప్రాంతంలో శాంతి నెలకొల్పడానికి ఇది సహాయ పడుతుందని తాను భావించడం లేదని ఆయన అన్నారు.

ఎడ్వర్డ్ కెన్నడీ భారత్ పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 3

కరణార్థుల వ్యవహారాల అమెరికా సెనెట్ న్యాయశాఖ ఉపసంఘ అధ్యక్షులు ఎడ్వర్డ్ కెన్నెడీ ఆగస్టు 10న కలకత్తా వస్తారు.

శరణార్థుల పరిస్థితులను పరిశీలించడానికి ఆయన భారత్ వస్తున్నారు. ఆయన భారత దేశంలో 5 రోజులు పర్యటిస్తారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్, యితర నాయకులు, అర్థిక వ్యవహారాల ప్రముఖులతో చర్చలు జరుపుతారు.

ముజిబుర్ విడుదలకై డిమాండ్ : కామన్స్ సభలో 130 మంది యం.పి.ల తీర్మానం ప్రతిపాదన

లండన్, ఆగస్టు 2

అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్‌ను విడుదల చేయాల్సిందిగా బ్రిటన్‌లోని వివిధ పార్టీలకు చెందిన 130 మంది పార్లమెంటు సభ్యులు డిమాండ్ చేశారు.

తూర్పు బెంగాల్‌కు త్వరితగతిని రాజకీయ పరిష్కారం జరిగేందుకు, అక్కడ జరుగుతున్న పోరాటాలు నిలుపుచేయించేందుకు ఇది చాలా అవసరమని కామన్స్ సభలో ప్రవేశపెట్టదలచిన తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ తీర్మానాన్ని మాజీ లేబర్ మంత్రి జాన్ స్టోన్ హౌస్ ప్రవేశపెడుతున్నారు. 300 మందికి పైగా పార్లమెంటు సభ్యుల సంతకాలను తీర్మానంపై సేకరించగలనని స్టోన్ హౌస్ తెలిపారు.

సంతకాలు పెట్టినవారిలో కన్సర్వేటివ్ మంత్రులు, కన్సర్వేటివ్ పార్టీ అధ్యక్షులు కూడా ఉన్నారు.

షేక్ ముజిబుర్ క్షేమాన్నిగురించి పాకిస్తాన్‌ను వాకబు చేస్తూ ఉండాల్సిందిగా లేబరు సభ్యులు, విదేశాంగ మంత్రి అలెక్ డగ్లస్‌కు విజ్ఞప్తి చేశారు.

బ్రిటిష్ ప్రభుత్వం పాకిస్తాన్‌తో సంప్రదించిన విషయాలు, వాటి పరిణామాలను బహిరంగ పర్చడం మంచిదికాదని తాను భావిస్తున్నట్లు సమాధానంగా డగ్లస్ చెప్పారు.

బ్రిటిష్ ప్రభుత్వం పాకిస్తాన్‌తో సంప్రదించిన విషయాలు, వాటి పరిణామాలను బహిరంగ పర్చడం మంచిదికాదని తాను భావిస్తున్నట్లు సమాధానంగా డగ్లస్ చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్యను బహిరంగ ప్రవేశ పెట్టడంకు బ్రిటన్ పొరపడ తీసుకోవాలని నిన్న కామన్స్ సభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రతిపాదనకు సమాధానంగా డగ్లస్ పై విధంగా చెప్పారు.

అ ప్రాంతంలో శాంతి నెలకొల్పడానికి ఇది సహాయ పడుతుందని తాను భావించడం లేదని ఆయన అన్నారు.

20 వేల మంది పాక్ మూకల హతం

కల్నల్ ఉస్మానీ వెల్లడి

బంగ్లాదేశ్‌లో ఒకప్రదేశం, ఆగస్టు 3

మార్చి 26 నుండి యిప్పటివరకు ఎంత తక్కువగా లెక్కలు వేసుకున్నా విముక్తి యోధులు కనీసం 20 వేల మంది పాక్ సైనికులను అధికార్లను మట్టుబెట్టారని విముక్తి దళాల అధినేత కల్నల్ ఉస్మానీ చెప్పినట్లు పి. టి. ఐ. తెలుపుతోంది.

ముక్తి వాహినికి అండగా ప్రకారం పాలక్షత్రిక పాక్ సైనికుల సంఖ్య ఇంకా చాలా హెచ్చుగా ఉంటుందని ఆయన తెలిపారు.

పాక్ సైన్యంలో గాయపడ్డవారిని లెక్కించడం సాధ్యపడే విషయం కాదని ఆయన తెలిపారు.

పాక్ సైన్యాలు అమెరికా దేశాలు సరఫరా చేసిన అత్యంత అధునాతన ఆయుధాలను ఉపయోగించి ప్రజల్ని ఊచకోత కొస్తున్నాయని ఆయన తెలిపారు.

అయినా ఇంత పెద్ద సంఖ్యలో పాక్ సైనికులు ముక్తి మోహుల చేతిలో హతమైపోయినటం వల్ల పాక్ సైన్యాలలో నిరుత్సాహం, బెదురు పుట్టిందని ఉస్మానీ తెలిపారు.

విదేశాల నుండి వామపక్షాలు ప్రభుత్వం పిస్తున్న ప్రజల్ని ఎలాగైనా ఆణచివేయాలనే పన్నాగంతో యూట్యూఖాన్ విదేశాల సాయం కోరారు. ఈ సమస్యను భారత్ - పాక్ సంధ్య వివాదంగా చిత్రించ చూస్తున్నారు అని ఉస్మానీ తెలిపారు.

బంగ్లాదేశ్‌లో పరిస్థితులు, జిల్లా సబ్ డివిజన్ పట్టణాలలో మాత్రమే పాకిస్తాన్ సైనిక పట్టు ఉంది. మిగిలిన గ్రామసీమలు బంగ్లా దేశ్‌లోని ఇతర ప్రాంతాలు ముక్తి దళాల ఏలుబడిలో ఉన్నాయని ఉస్మానీ తెలిపారు.

అలీ అన్వారీ నేడు శాసనమండలిలో శ్రీ వై. వి. కృష్ణారావును చెప్పారు.

పై రకాల వైద్యం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 10 ఆసుపత్రులను ఏర్పాటు చేస్తుందని మంత్రి చెప్పారు.

గుడివాడలోని హోమియో ఆసుపత్రిని హైదరాబాద్‌లోని మరో రెండు కళాశాలలను స్వాధీనం చేసుకునే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని అసుబంద ప్రశ్నలకు సమాధానంగా శ్రీ అన్వారీ చెప్పారు.

ఆయుర్వేదం, యూనాని వైద్యంపై నిర్దిష్ట పరిశోధన సలహాలను ప్రభుత్వం తూచాం దిలిపింది అన్న శ్రీ కృష్ణారావు ప్రశ్నకు సమాధానమిస్తూ, దీనికి సంబంధించిన సమాచారం తనవద్ద లేదని మంత్రి చెప్పారు.

బిహార్ ఎన్నికలు

కాంగ్రెస్ ఆధిక్యత

పాట్నా, ఆగస్టు 3

బిహార్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత సాధించింది. 318 స్థానాలకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 167 స్థానాలు సాధించింది. ఇతర పార్టీలు, స్వతంత్రులు 151 స్థానాలు సాధించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ

(రహదారులు - భవనములు)

టెండరు నోటీసు

నెం. 6/71-72

ది 2-8-1971 వ తేదీ సాయంత్రము గం॥ 3-30 ని॥ వరకు ప్రజాపనుల శాఖ (రహదారులు - భవనములు) లో నమోదు కాబడిన I నుండి III వ తరగతి గుత్తేదార్లు (కంట్రాక్టర్లు) నుండి యీ దిగువ ముద్రితంచిన పనులకు సీలుచేసిన టెండరు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు (టెండరు షెడ్యూలు ఖరీదు ఎర్రి పరిస్థితులలోను తిరిగి వాపసు యివ్వబడదు). ఎగ్జిక్యూటివ్ యింజనీరు (రహదారులు - భవనములు) కాళాలు "III rd., Other Remittances" నకు జమక

వ్యవసాయ కార్మికులకు కరువు పనులు కల్పించి, చౌక డిపోలు నెలకొల్పాలి

సిద్ధిపేట, గిద్దలూరు, పిఠాపురం, పత్తికొండ తాలూకాల కమ్యూనిస్టుపార్టీ మహాసభల డిమాండ్

విజయవాడ, ఆగస్టు 4

వ్యవసాయ కార్మికులకు కరువు పనులు కల్పించాలనీ, ప్రతి గ్రామంలోనూ, పట్టణాల్లోని, ప్రతి వార్డులలోనూ చౌక డిపోలు నెలకొల్పాలని శాశ్వత కరువు నివారణకు ఇరిగేషన్ కార్యక్రమాలు చేపట్టాలని సిద్ధిపేట, గిద్దలూరు, పిఠాపురం, పత్తికొండ తాలూకాల నెల్లూరు ఉయ్యూరు పట్టణాల కమ్యూనిస్టుపార్టీ మహాసభలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

మెదక్ జిల్లా సిద్ధిపేట తాలూకాలో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితులన్నిట్నీ దృష్ట్యా, సిద్ధిపేట తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించ వలసిందిగా యిటీవల జరిగిన తాలూకా కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ డిమాండ్ చేసింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ. గురవారెడ్డి అరుణ పతాకాన్ని ఎగురవేశారు.

మహాసభ నిర్వహణకు శ్రీయుతులు కిషోర్ బుమార్, టి. మల్లయ్య, అధ్యక్షవర్గంగా ఎన్నికయ్యారు. యిటీవలి కాలంలో చనిపోయిన పార్టీ కార్యకర్తలకూ సంతాపం వ్యక్తంచేస్తూ తీర్మానం ఆమోదించారు.

తాలూకా సమితి కార్యదర్శి శ్రీ ఎం. వీరాబుద్దీన్ రాజకీయ, అర్థిక నివేదిక సమర్పించారు.

నిర్మాణ సమస్యలపై దీర్ఘమైన చర్చ జరిగింది. సభకు 182 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

బంగ్లాదేశ్‌ను వెంటనే గుర్తించవలసిందిగా మహాసభ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

సిద్దిపేట తాలూకాలో ఎప్పుడూ తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నప్పట్నీ, తాలూకాను కరువు ప్రాంతంగా గుర్తించవలసిందిగాను, సహకార బ్యాంకులు, భూమితనఖా బ్యాంకులు రుణాల వసూళ్ళను ఆపుచేయవలసిందిగాను కోరుతూ తీర్మానించింది.

విద్యుత్ రేట్లు హెచ్చించును ఖండిస్తూను వెట్టిచాకిరీ, గ్రామాలలోను చౌక ధాన్యం డిపోలను తెరవవలసిందిగాను కోరుతూ మరో తీర్మానం ఆమోదించింది.

జూలై 26 వ తేదీ సాయంత్రం శ్రీ లక్ష్మారెడ్డి అధ్యక్షతన సుమారు 4 వేల మంది ప్రజలతో బహిరంగ సభ జరిగింది. శ్రీ ఎం. కె. మొయినుద్దీన్ తీర్మానాలను వివరిస్తూ ప్రసంగించారు.

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా యిచ్చిన హామీలను అమలు జరపవలసిందిగా కాంగ్రెసు ప్రభుత్వంపై ఒత్తిడి చెయ్యమని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి నిరోధక శక్తులను వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ప్రజలు ఐక్యంగా వుండాలనీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటం జరిపి, న్యాయసమ్మతమైనవన్నీ కోరుకోవలసిందిగా ప్రజలు పోరాడుతు కోవాలనీ, భూస్వాములు జరిపే దుష్టులకు వ్యతిరేకంగా విలవిడి పోరాడాలనీ విజ్ఞప్తి చేశారు.

పార్టీ జెండా కింద ప్రజానీకం అంతా ఐక్యమవాల్సిన అవస్యకత లేగడకంటె యిప్పుడు ఎక్కువగా వుందనీ భూపరిమితి తగ్గించుకోడానికి, ధరలపై కంట్రోళ్ళు విధించేందుకు వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచుకోడానికి వ్యవసాయ కార్మికుల, రైతాంగం ఐక్యంగా వుండాలని శ్రీ గురవారెడ్డి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

మహాసభను విజయవంతం చేయడానికి ఆర్థికంగాను, ఇతర విధాలా సహాయపడిన ప్రజానీకానికి శ్రీ దాల్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు.

బహిరంగ సభ అనంతరం బుర్రకథ జరిగింది.

గిద్దలూరు తాలూకా పార్టీ మహాసభ

కరువుపనులు వెంటనే కల్పించాలని, చౌకడిపోలు పెట్టాలని

గిద్దలూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ఒంగోలు జిల్లా, గిద్దలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ జూలై 27, 28 తేదీలలో తురిమెళ్ళలో జరిగింది

ఈ ప్రాంతంలో భయంకరమైన కరువున్నా మహాసభ ఖర్చులకు 200 పనులు చేయటం జరిగింది. వివిధ శాఖలనుండి 70 మంది ప్రతినిధులు మహాసభకు హాజరైనారు. తురిమెళ్ళ సర్పంచ్ శ్రీ బెల్లంకొండ వెంకట రంగయ్య మహాసభకు అధ్యక్షతవహించారు.

సోయుజ్ వీరుల మృతికి, ఆగర్త మూడి లక్ష్మీనారాయణ, పాటిబండ్ల రంగనాయకుల మృతికి సంతాప తీర్మానాలు చేయబడ్డాయి.

శ్రీ తుపాకుల బసవయ్య తాలూకాలోని రాజకీయ పరిస్థితులపై పార్టీ సాగించిన ఉద్యమాలపై సమీక్ష యిచ్చారు. దీనిపై 12 మంది ప్రతినిధులు ప్రసంగించారు. తాలూకాలో పార్టీ నిర్మాణంలో స్పష్టత ఏర్పడడానికి కారణాలను శ్రీ వెంకట రంగయ్య వివరించారు. జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పి. శ్రీరాములు రాజకీయ రిపోర్టు, నిర్మాణం రిపోర్టును వివరించారు.

తాలూకాలో 2 మాసాలనుండి వర్షం లేనందున ప్రభుత్వం ఉలనన్నీ దెబ్బతిన్నాయి. 10 వెలఎకరాలకు పరిహారమూడా పోయలేదు. పనులు లేక అప్పులుపుట్టక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాన తక్షణం కరువు పనులు ప్రారంభించాలని మహాసభ తీర్మానించింది

శాశ్వత కరువు నివారణకు సి 1 లేదు ప్రాజెక్టు, తురిమెళ్ళ పిండిగుండు స్కీము, మంజూరు అయిన చెరువు పనులు ప్రారంభించాలని గుండ్ల మోటు ప్రాజెక్టు మంజూరు చేయాలనీ, రిగ్గులతో బావులు త్రవ్వించాలని మహాసభ మరో తీర్మానం చేసింది

గిద్దలూరుకు 7మైళ్ళ దూరంలోవున్న నల్లమల కొండలో దిగువ మెట్ట దగ్గర కాగితపు ఎత్తిపను నెలకొల్పాలనిమరో తీర్మానంచేయబడింది.

మంజూరు అయిన సగిలేరు వంతెన వెంటనే ప్రారంభించాలనీ,గుండ్లకమ్మవంతెన కనిభం దగ్గర వెంటనే మంజూరు చేయాలనీ మహాసభ తీర్మానించింది.

సమితి ఎన్నిక

20 మందితో తాలూకా సమితి ఎన్నికైనది.- మరోకరిని కోఆప్ట చేసుకొనుటకు సమితికి అధికారం యివ్వబడింది.

తదనంతరం సమితి సభ్యులు సమావేశమై శ్రీ తుమాటి జనమయ్యను కార్యదర్శిగాను, శ్రీ ఆవుల ఈశ్వరరెడ్డిని సహాయ కార్యదర్శిగానూ, శ్రీ బెల్లంకొండ రంగయ్య, షేక్ కాశిం పీరా, శ్రీ బత్తిన రామయ్యలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

వార్డు నిధికి రు. 600 విరాళాలు మహాసభలో వాగ్దానం వచ్చింది ఆగస్టు 9 వ తేదీలోపు యీ మొత్తం యివ్వాలని నిర్ణయించబడింది.

సాయంకాలం 200 మందితో పూరేగింపు జరిగింది. పూరేగింపు అనంతరం శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ పి. శ్రీ రాములు, శ్రీ తుపాకుల బసవయ్య, శ్రీ ఆవుల ఈశ్వరరెడ్డి శ్రీ యం. వెంకటరంగారెడ్డి ప్రసంగించారు. కందుకూరు దళంచే అల్లూరి సీతారామరాజు బుర్రకథ చెప్పబడింది.

పిఠాపురం తాలూకా పార్టీ మహాసభ

తాలూకాలో ఎక్కువభాగం చేనేత సొసైటీలు మూలపడ్డాయి. కాబట్టి యీ సొసైటీలకు బ్యాంకులద్వారా అప్పులు యిప్పించి చేనేత పరిశ్రమ పునరుద్ధరణకుతోడ్పడాలనికోరుతూ పిఠాపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ కొత్తవల్లి గ్రామంలో యిటీవల జరిగింది, శ్రీ కాకి తిరుపతిరావు అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు జాతీయ-అంతర్జాతీయ రాజకీయాలపైన, మరియూ పార్టీ నిర్మాణ రిపోర్టును యిచ్చారు.

తదుపరి, తాలూకా సమితి కార్యదర్శి శ్రీ మొగిలి సూర్యారావు తాలూకా పార్టి కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెట్టారు. కార్యదర్శి నివేదికపై మహాసభలో కూలంకషమైన చర్చ జరిగింది. అనంతరం కార్యదర్శి నివేదికను మహాసభ ఆమోదించింది. జిల్లా మహాసభకు 27 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

తాలూకా సమితి కార్యదర్శిగా శ్రీ మొగిలి సూర్యారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ రావు రంగనాయకులు కమిటీ సభ్యులుగా శ్రీ పుర్వుల సత్యనారాయణ, శ్రీ తిరుపతిరావు శ్రీచిట్టాడి చిన్న ఎన్నికైనారు.

సోయుజ్ వీరులమృతికి సంతాపం వెలబుచ్చుతూ తీర్మానం చేయబడింది. తాలూకాలో కొందరు పార్టీ ముఖ్యుల మృతికి కూడా సంతాప తీర్మానాలు ఆమోదించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించాలనీ, అధికధరలను అదుపులో పెట్టాలనీ చౌక డిపోలు నెలకొల్పాలని దుర్భిక్ష పరిస్థితులు మూలకంగా వ్యవసాయ కార్మికులు పలస పోతున్నారని కనుక ఎలేరుజల్యాయప నిర్మాణానికి పూనుకోవాలని మహాసభ తీర్మానాలు ఆమోదించింది.

బంజర్ల పట్టాల మంజూరు కార్యక్రమం త్వరితగతిని పూర్తి చేయాలని మరో తీర్మానంలో కోరబడింది.

తాలూకాలో రజకులకు బట్టలు ఉతుకుకొనుటకు చెరువులు లేకూయిందనీ పిఠాపురంలో రజకులకు దోబీఘాటాలు మున్సిపాల్టీ నిర్మించాలని మరొక తీర్మానం చేశారు.

పత్తికొండ తాలూకా పార్టీ మహాసభ

ఇటీవల పెంచిన విద్యుచ్ఛక్తి రేట్లను తగ్గించాలని యూనిట్ 15 పైసలకు బదులు 12 పైసలే వసూలు చేయాలని పత్తికొండ తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

కర్నూలుజిల్లా పత్తికొండ తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ గత నెల 27, 28 తేదీలలో నల్లకదొడ్డి గ్రామంలో జరిగింది డాక్టర్ ఎ. నాగన్న, శ్రీ ఎలహరి పున్నయ్య సమితికి శ్రీయుతులు ఎం. రామచంద్రయ్య, టి. రాయుడు, పి.ప్రకాశం, డి వెంకయ్య, శివశంకర్ క్రిష్ణయ్య, కర్నాటి రామయ్య, టి. మక్కంటి, అరిగెల సుబ్బరామయ్య, పి. గోపాలరావు బి. వి. వలం, పి. బుడి నాయుడు, షేక్ దస్తగిరి, డి. శకుంతలమ్మ, పి. సూర్యాంబ, కె. రామచంద్రన్‌గారలు ఎన్నుకోబడ్డారు.

ఇరుకొక యిద్దరిని కోఆప్టు చేసుకొనుటకు సమితికి అధికారమిస్తూ తీర్మానించబడింది. తరువాత జిల్లా మహాసభకు 23 మంది ప్రతినిధులను ఎన్నుకోవడమైంది. ఇరుకొక నల్గురు ప్రతినిధులను ఎన్నిక చేసేందుకు జిల్లా సమితికి అధికార మివ్వబడింది.

రోజురోజుకూ వినియోగంగా పెరిగిపోతున్న బియ్యం ధరలను అదుపులో పెట్టేందుకు వెంటనే ప్రభుత్వం చౌక డిపోలు పెట్టాలనీ, ఆ విధంగానే యితర జీవితావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టుటకు తగు చర్యలు తీసుకోవాలని, ఎక్కడ బడినా గుంటలతో అధ్వాన్నంగా తయారయిన మునిసిపలు రోడ్లను మరమ్మతు చేయించుటకు మునిసిపలు అధికార్లు వెంటనే తగు చర్యలు తీసుకోవాలనీ, డి. కె ఇంజ్లు కాలేజి విద్యార్థి నిలకు ప్రభుత్వం ప్రత్యేకబస్సు లేర్పాటు చేయాలనీ, కార్మికుల హక్కులను కాలరాచి చేస్తున్న పారిశ్రామిక సంబంధాల కమిషన్ చట్టాన్ని అంధ్ర ప్రభుత్వం వెంటనే వున సంహరించుకోవాలనీ, ట్రాఫిక్ రూల్సు పేరుతో పోలీసులు అమాయక ప్రజలపై సాగించుతున్న జులుమును ఆపివేయాలనీ యీ మహాసభలో తీర్మానాలు చేయబడ్డాయి.

సమితికి శ్రీయుతులు ఎం. రామచంద్రయ్య, టి. రాయుడు, పి.ప్రకాశం, డి వెంకయ్య, శివశంకర్ క్రిష్ణయ్య, కర్నాటి రామయ్య, టి. మక్కంటి, అరిగెల సుబ్బరామయ్య, పి. గోపాలరావు బి. వి. వలం, పి. బుడి నాయుడు, షేక్ దస్తగిరి, డి. శకుంతలమ్మ, పి. సూర్యాంబ, కె. రామచంద్రన్‌గారలు ఎన్నుకోబడ్డారు.

ఇరుకొక యిద్దరిని కోఆప్టు చేసుకొనుటకు సమితికి అధికారమిస్తూ తీర్మానించబడింది. తరువాత జిల్లా మహాసభకు 23 మంది ప్రతినిధులను ఎన్నుకోవడమైంది. ఇరుకొక నల్గురు ప్రతినిధులను ఎన్నిక చేసేందుకు జిల్లా సమితికి అధికార మివ్వబడింది.

ఉయ్యూరు పట్టణ పార్టీ మహాసభ

ఉయ్యూరు, ఆగస్టు 4

కృష్ణా జిల్లా ఉయ్యూరు పట్టణ కమ్యూనిస్టు పార్టీ మహాసభ జులై 31 వ తేదీ జరిగింది శ్రీ టి. తాతంరాజు అధ్యక్షత వహించారు.

సోయుజ్ వీరుల మృతికి సంతాపం తెలిపుతూ తీర్మానం చేశారు. తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పెనమహంతి కృష్ణమూర్తి రాజకీయ రిపోర్టు యిచ్చారు.

శ్రీ మోహనరావు కార్యదర్శిగానూ, శ్రీ కొడాలి వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శిగానూ మరో 7 గురుతో కమిటీ ఎన్నికైనది.

ఎంచాయితీ వ్యవహారాలు చూచేందు 5 గురితో కమిటీ ఎన్నుకున్నారు. తాలూకాకు మహాసభకు 8 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నారు. చౌక డిపోలు వెంటనే తెరవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నెల్లూరు టవున్ పార్టీ మహాసభ

నెల్లూరు టవును కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ ఆగస్టు 1వ తేదీ నర్మనెంటుపందు ఆఫీసులో జరిగింది. 61 మంది హాజరైనారు. మహాసభకు శ్రీయుతులు అరిగెల సుద్రామయ్య, శ్రీధి, మక్కంటి, శ్రీపి గోపాలరావు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.

సోవియట్ అంతరిక్ష యాత్రికులు; ఎస్. వి. మాడే, కోర్జేకర్, యస్. సత్యనారాయణరెడ్డి, దుద్దుం మొహిద్దీన్, ఆగర్త మూడి లక్ష్మీనారాయణ, పి. రంగనాయకులు,మున్నెం వెంకటయ్య, వడ్డి నాగేశ్వరరావుగారల అకాల మరణానికి సంతాపం వెల్లడిస్తూ సభవారు ఒక్క నిమిషంలేచి నిలబడి శ్రద్ధాంజలి ఘటించారు.

ఎమ్మెల్యే జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య ప్రస్తుత రాజకీయ పరిస్థితి, కమ్యూనిస్టుపార్టీ విధానం గూర్చి వివరించారు. నెల్లూరు టవును కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. రాయుడు 1969 మార్చి నెలలో జరిగిన గత మహాసభ నుండి యిప్పటి వరకు జరుగుతున్న పార్టి కార్యక్రమంపై నివేదిక ప్రవేశ పెట్టారు.

పార్టీ విధానం, ఎన్నికల ఎత్తుగడలు, పార్టీ నిర్మాణ పరిస్థితిపై పలువురు సభ్యులు చర్చించారు. తర్వాత శ్రీ పి. రామకోటయ్య సమాధాన మిచ్చిన తమపరి నూతన జిల్లా కమిటీ ఎన్నికైనది.

వ్యవసాయ కార్మిక సంఘ జనరల్ బాడీ

తుమ్మగుంటలో

కనిగిరి, ఆగస్టు 3

ఒంగోలుజిల్లా, కనిగిరి తాలూకా తుమ్మగుంటలో జులై 29 న వ్యవసాయ కార్మిక సంఘ జనరల్‌బాడీ సమావేశం జరిగింది 60 మంది హాజరయ్యారు.

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ సయ్యద్ హనీఫ్ భూపోరాటం, దేశ రాజకీయ పరిస్థితి, కనిగిరి తాలూకాలో సాగర్ కాల్వలకై మహజర్లపై సంతకాల కార్యక్రమం గురించి వివరించారు.

శ్రీ నారెళ్ళ వెంకటస్వామి అధ్యక్షులుగా, శ్రీ పర్శిపోగు తిరుపాలు కార్యదర్శిగా, మరో 7 గురు సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అప్పటికప్పుడే సాగర్ కాల్వలకై మహజరుపై 200 సంతకాలు చేయించారు. మరో 200 సంతకాలు చేయించాలని నిర్ణయించారు.

మువిగడపలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

గజ్వేల్, ఆగస్టు 4

గజ్వేల్ తాలూకా మువిగడప గ్రామంలో తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ టి. బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన పార్టి కార్యకర్తల సమావేశం జులై 29 న జరిగింది.

కమ్యూనిస్టు పార్టీ ఆశయాలను శ్రీ బాల కృష్ణారెడ్డి వివరించారు.

శ్రీ దాలయ్య కార్యదర్శిగా, శ్రీ జిత్తేందర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా, శ్రీ జనార్దనరెడ్డి ఆఫీసు కార్యదర్శిగా, శ్రీ యాదయ్య కోశాధికారిగా ఎన్నికయ్యారు.

ఆదేరోజు సాయంత్రం ఊరేగింపు జరిపి పార్టి కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ సర్పంచ్ శ్రీ పీర్ల సల్లి మల్లారెడ్డి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన బహిరంగసభలో తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. బాలకృష్ణారెడ్డి, శ్రీ మల్లారెడ్డి ప్రసంగించారు.

అధిక ధరలు అదుపులో వుంచాలనీ, అటవీ బంజర్లు పంచాలని డిమాండ్

గ్రామ కమ్యూనిస్టుశాఖా మహాసభల తీర్మానం

విజయవాడ, ఆగస్టు 4

అటవీ బంజర్లను విడిగొట్టి పేదలకు పంపకం చేయాలనీ, అధిక ధరలను అదుపులో పెట్టి చౌక డిపోలు నెలకొల్పాలని రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న గ్రామ కమ్యూనిస్టు శాఖా మహాసభలు ఆమోదించిన తీర్మానాల్లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి

గుంటూరు తాలూకా కంతేరు గ్రామ కమ్యూనిస్టుశాఖ సర్వసభ్య సమావేశం శ్రీ టి. వెంకయ్య అధ్యక్షతన ఈ నెల 1 వ తేదీన జరిగింది.

పార్టీ సభ్యులు, పాసుయినవారు 100 మంది హాజరయ్యారు.

తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీవాసిరెడ్డి మల్లికార్జునరావు రాజకీయపరిస్థితిపై, తాలూకా పార్టి మహాసభ ప్రాముఖ్యతను వివరించారు.

కంతేరుగ్రామంలో ఈ నెల 7, 8 తేదీలలో జరిగే గుంటూరు తాలూకామహాసభను జయప్రదం చేయాల్సిందిగా గ్రామశాఖ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి పార్థసారథి విజ్ఞప్తిచేశారు.

తాలూకా మహాసభ నిర్వహణకుగాను శ్రీ కర్రి ఏసోబు అధ్యక్షులుగా, శ్రీ పోలిశెట్టి ఉపాధ్యక్షులుగా శ్రీ మల్లూరి వెంకటేశ్వర్లు కార్యదర్శి, కోశాధికారిగా, మరో 8 మంది సభ్యులతో ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకున్నారు.

గుంటూరు తాలూకాలో కరువు పరిస్థితి ఏర్పడినదృష్ట్యా, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలనీ గ్రామాలలో చౌక డిపోలు పెట్టాలని కోరుతూ తీర్మానించారు.

పోరంకిశాఖా మహాసభ

రంకిపాడుల్లాను పోరంకిశాఖా మహాసభ ఈనెల 1 న శ్రీ తాతినేని వెంకట్రామయ్య అధ్యక్షతన జరిగింది.

భవిష్యత్ కార్యక్రమం గురించి సర్చించిన అనంతరం శ్రీ ఆకు సూరి వరం రామయ్య శాఖా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

మల్లాపురం శాఖ

భువనగిరి తాలూకా మల్లాపురం గ్రామ శాఖా మహాసభ జూలై 25 న శ్రీ ఎలిగల నారాయణ అధ్యక్షతన జరిగింది.

గత మహాసభ నుండి యిప్పటివరకు గ్రామంలో పార్టి నిర్వహించిన కార్యక్రమంపై చర్చించారు.

శ్రీ గోనె పాపయ్య శాఖా కార్యదర్శిగా, శ్రీ మెరిగల నారాయణ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

కొండాపురం శాఖ

భువనగిరి తాలూకా కొండాపురం గ్రామ శాఖా మహాసభ శ్రీ గోనె ఆగయ్య అధ్యక్షతన జరిగింది.

గ్రామంలో పార్టి నిర్వహించిన భూపోరాటం, ఇతర సమస్యలపై చర్చించారు.

శ్రీ గోనె పల్లేశం శాఖా కార్యదర్శిగా, శ్రీ జల్లా విఠల్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

వాసాలమర్రి శాఖ

భువనగిరి తాలూకా వాసాలమర్రి గ్రామ శాఖా మహాసభ జులై 21 న శ్రీ దైన రాములు అధ్యక్షతన జరిగింది.

శాఖా కార్యదర్శిగా శ్రీ చనమల్ల య్యగారి సర్వయ్య,సహాయ కార్యదర్శిగా శ్రీ అడిపురం రాములు, ఎన్నికయ్యారు.

పై శాఖా మహాసభలకు తాలూకా సమితి తరపున శ్రీయుతులు శ్రీ సర్వాయిగౌడయ్య గుప్త, మూరగొని కృష్ణయ్యగౌడు, లింగుల పల్లి పెంటయ్య హాజరై రాజకీయ రిపోర్టిచ్చారు.

వేములమడశాఖ

దివిలాలూకా వేములమడ గ్రామశాఖా మహాసభ శ్రీ దప్పిడి గోపాలం అధ్యక్షతన జూలై 25 న జరిగింది. 25 మంది సభ్యులతో శాఖా నిర్మాణం జరిగింది.

శాఖా కార్యదర్శిగా గ్రామ సర్పంచ్ శ్రీ దప్పిడి వెంకటరత్నం, సహాయ కార్యదర్శిగా శ్రీ యామ వీరయ్య ఎన్నికయ్యారు.

తాలూకా మహాసభకు 8 మంది ప్రతినిధులను ఎన్నిక చేశారు.

చౌక డిపోలు పెట్టాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు గ్రామశాఖ తరపున, వందమంది తరపున టెలిగ్రాంలు యిప్పించాలని నిర్ణయించారు.

చౌక డిపోలకై మహజర్లపై సంతకాలు సేకరించాలని నిర్ణయించారు.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కాకుమూడి దేవసుందరరావు హాజరయ్యారు

కూచిపూడి సెంటర్

కూచిపూడి సెంటర్‌లో 16మంది సభ్యులతో పార్టి శాఖ పునర్నిర్మాణం జరిగింది

కార్యదర్శిగా శ్రీ కోడుకొండ వెంకయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ సరీదు వీరాస్వామి ఎన్నికయ్యారు.

తాలూకా మహాసభకు 6 గురు ప్రతినిధులను ఎన్నిక చేశారు.

వందాయతీ తరపున, పార్టీశాఖ తరపున చౌకడిపోలు కోరుతూ జిల్లాకలెక్టరుకు టెలిగ్రామ్‌లు యిప్పించాలని తీర్మానించారు. చౌకడిపోలు కోరుతూమహజర్లపై సంతకాలుసేకరించాలని నిర్ణయించారు. తాలూకా సమితి తరపున శ్రీయుతులు చెన్నకేశవరావు, దేవసుందరరావు హాజరయ్యారు.

గూడపాడుశాఖ

దివి తాలూకా గూడపాడుగ్రామ శాఖా మహాసభ జులై 30 న జరిగింది. 47 మంది సభ్యత్వాలు తీసుకున్నారు.

సమావేశానికి శ్రీ యాడె భగవంతరావు అధ్యక్షత వహించారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ యాడె చంద్రశేఖరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ వసమర్తి కోటేశ్వరరావు, మరో 7 గురు సభ్యులతో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

తాలూకా మహాసభకు ప్రతినిధులుగా 16 మందిని ఎన్నుకొన్నారు. చౌక డిపోలు వెంటనేతెరిపించి కిలో బియ్యం 87 పైసలకే అమ్మించాలని కోరుతూ కలెక్టరుకు టెలిగ్రాం యివ్వాలని, మహజరుపై సంతకాలు సేకరించాలని తీర్మానించారు. తాలూకా సమితి నాయకులు శ్రీ కారుమూరి దేవసుందరరావు హాజరయ్యారు.

కపిశేశ్వరపురం శాఖ

తూర్పు గోదావరి జిల్లా అలమూరు తాలూకా కపిశేశ్వరపురం శాఖా మహాసభ యిటీవలన జరిగింది.

జిల్లా పార్టి నాయకులు శ్రీ పాలవర్ల సత్యనారాయణ, తాలూకా నాయకులు శ్రీ కొంపాటి సూర్యనారాయణ, శ్రీ బుర్రుస్త సత్యనారాయణ పార్టి నిర్మాణం, దేశ రాజకీయ పరిస్థితి, భూ పోరాటం గురించి వివరించారు

చౌక డిపోల ద్వారా బియ్యం సప్లయి చేయాలని, ఆక్రమించిన ఇండ్లస్థలాలను, బంజరు భూములను పట్టాలివ్వాలని కోరుతూ తీర్మానించారు.

శ్రీ దేవరాజు సోమసుందరరావు శాఖా కార్యదర్శిగా, శ్రీ దేవరకొండ పురుషోత్తం సహాయ కార్యదర్శిగా, మరో 7 గురితో కమిటీ ఎన్నికైంది.

మందపేటలో ఈనెల 7, 8 తేదీలలో జరిగే తాలూకా పార్టి మహాసభకు 9 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

కన్నాయకు ముదవల్లిశాఖ

తణుకు తాలూకా కన్నాయకు ముదవల్లి శాఖ మహాసభ శ్రీ పాయసం మహేశ్వరరావు అధ్యక్షతన జులై 27న జరిగింది.

తాలూకా సమితి సహాయ కార్యదర్శి శ్రీమద్దాల వెంకటస్వామి పార్టి నిర్మాణం, రాజకీయ పరిస్థితిపై రిపోర్టిచ్చారు.

శ్రీ రామాయణం వెంకట్రావు శాఖా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

చేల్పూరు శాఖ

తణుకు తాలూకా చేల్పూరు గ్రామ శాఖా మహాసభ శ్రీ కోటవల్లి సుబ్బారావు అధ్యక్షతన యిటీవల జరిగింది.

కార్యదర్శి శ్రీ వి.వి. భాస్కర్ గ్రామంలో పార్టి కార్యకలాపాలపై రిపోర్టిచ్చారు.

తాలూకా సమితి కార్యదర్శి శ్రీ భూపతి రాజుసుబ్బరాజు పార్టి నిర్మాణం, దేశరాజకీయ పరిస్థితిపై రిపోర్టిచ్చారు.

శ్రీ వి. వి. భాస్కర్ శాఖా కార్యదర్శిగా శ్రీ యర్రంశెట్టిమారియ్యసహాయకార్యదర్శిగా మరో 7 గురితో కమిటీని ఎన్నుకున్నారు.

తాలూకా పార్టీ మహాసభకు 12 మంది ప్రతినిధులను పంపాలని నిర్ణయించారు.

పల్లెపాడు శాఖ

నెల్లూరు తాలూకా పల్లెపాడు గ్రామశాఖా సమావేశం జులై 30 న శ్రీ బొమ్మయ్య అధ్యక్షతన జరిగింది.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పి. వేదాచలం హాజరయ్యారు.

అమరజీవి మన్నెం వెంకటయ్య కుటుంబ సహాయ నిధికి పల్లెపాడులో ఈ నెల 5 న విరాళాల వసూలు చేయాలని నిర్ణయించారు.

నమిలే గ్రామశాఖ

భువనగిరి తాలూకా నమిలే గ్రామ శాఖా మహాసభ శ్రీ సాకలి సోమయ్య అధ్యక్షతన జరిగింది. 20 మంది సభ్యులుహాజరయ్యారు. శ్రీ వేదటి విఠలయ్య కార్యదర్శి నివేదిక యిచ్చారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ వేదటి విఠలయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ గవ్వల లిక్షపతి ఎన్నికయ్యారు.

రాయగిర్ శాఖ

రాయగిర్ గ్రామశాఖామహాసభ శ్రీ సుదగాని రాజయ్యఅధ్యక్షతన యిటీవల జరిగింది.

శ్రీ గండమల్ల మల్లయ్య శాఖాకార్యదర్శిగా, శ్రీ సుదగాని రాజయ్య సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

బసంతాపురం శాఖ

బసంతాపురం గ్రామ శాఖా మహాసభ శ్రీ ఆవుల కిష్టయ్య అధ్యక్షతన జరిగింది. 30 మంది సభ్యులు హాజరయ్యారు

శ్రీ మెండు పాపిరెడ్డి శాఖా కార్యదర్శిగా, మరో ముగ్గురితో కమిటీ ఎన్నికైంది.

ధర్మారెడ్డిగూడెం శాఖ

ధర్మారెడ్డిగూడెం గ్రామశాఖా మహాసభ జూలై 25 న శ్రీ గోపాల సిద్దయ్య అధ్యక్షతన జరిగింది.

శ్రీ గోపాల్ సిద్దయ్య కార్యదర్శి నివేదిక యిచ్చారు.

శాఖా కార్యదర్శిగా శ్రీ గోపాలసిద్దయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ కె రామన్ రెడ్డి, మరో ముగ్గురితో కమిటీ ఎన్నికైంది.

పై మహాసభలలో తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పరెడ్డి చెన్నారెడ్డి రాజకీయ రిపోర్టి

(మిగతా 4 పేజీలో)

రేడియో

శుక్రవారం అగస్టు 6

శక 1893 ☆ శ్రావణ 15

విజయవాడ

357.1 మీ. [840 కిలోసై.]

ఉదయం : 6-00 వందేమాతరం, 6-02 అం. వా: 6-04 ప్రసార విశేషాలు; 6-10 భక్తిరంజని; 6-40 సూక్తిముక్తావళి; 6-45 పొలం పనులు; 6-55 వీణ; 7-05 తె. వా: 7-15 గాంధీ మార్గము; 7-40 ప్రాంతీయ సంగీతం; 8-00 హిం. వా: 8-10 అం. వా: 8-20 హై. వలె; 9-00 హిం. వా: 9-02 అం, వా: 9-04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 11-45 చిత్ర తరంగిణి; 12-00 వాసాకృష్ణమూర్తి వీణ; 12-

విశాలాంధ్ర

1971 ఆగస్టు 5 గురువారం

చల్లపల్లి షుగర్స్ దగా శ్రీ కాకాని వంత

కృష్ణాజిల్లా దివి తాలూకాలోని చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం రైతాంగాన్ని, ప్రభుత్వాన్ని దగా చేస్తున్నది

గత మూడు సీజన్‌లకు కలిపి చెరకు రైతాంగానికి రు. 86 లక్షలు బకాయి పెట్టింది. ఫ్యాక్టరీకి చెరకు తోలిన 14 రోజుల లోపల రైతుకు డబ్బు చెల్లించకపోతే చట్ట ప్రకారం ప్రభుత్వం చర్య తీసుకోవచ్చు ఇందుకు గురి కాకుండా తప్పించుకునేందుకు రైతులపై ఒత్తిడి తెచ్చి వారినుండి డబ్బు చెల్లించినట్లు రశీదులు తీసుకొని, వారి కివ్వాల్సిన డబ్బుకు ప్రామిసరీ నోట్లు యిచ్చింది.

డబ్బు చెల్లించకుండానే యీ విధమైన దగాకోరు పనిచేసినట్లు ఇంతకు ముందే ప్రభుత్వ దృష్టికి తీసుకరాబడింది దీనా వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం, తాను దర్యాప్తు చేయగా 1969-70, 1970-71 సీజన్‌లకు ఫ్యాక్టరీ రైతాంగానికి బాకీ వున్నట్లు కన్పించలేదని శాసనమండలిలో జవాబు చెప్పడం గర్హనీయం

ప్రైవేటు యజమానుల మోసానికి గురైన రైతాంగానికి న్యాయం చేయవలసిన మంత్రి ఫ్యాక్టరీ వాదనను సమర్థించడం అనుచితం.

వంద-మంది చెరకు రైతులు ప్రత్యేకించి హైదరాబాదు వెళ్ళి కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ద్వారా శాసనమండలి ఛైర్మన్‌ను కలుసుకొని చల్లపల్లి షుగర్స్ దుర్మార్గపు పద్ధతులను వివరించారు.

గ్రామిరీనోట్లను కొన్ని, చల్లపల్లి షుగర్స్‌పేర, కొన్ని అంకినీడు ప్రసాద్ పేర. మరికొన్ని పద్మనాభ ప్రసాద్ పేర ఇచ్చారు. వాటిపై వారి సంతకాలు లేవు తీరా యిప్పుడు రైతులు డబ్బు అడిగితే డబ్బు లేదని సమాధాన మిస్తున్నారు.

ఫ్యాక్టరీ భూమి 2,500 ఎకరాలు, యజమానుల భూమి 500 ఎకరాలు ప్రభుత్వం భూగరిష్ట పరిమిత చట్టంక్రింద స్వాధీనం చేసుకోనున్నారని అందుకు నష్టపరిహారం ఇస్తే, అందులోనుంచి రైతులకు ఇస్తామని చెబుతున్నారు

ఫ్యాక్టరీ భూములు, భవనాలు, యంత్రాలు తాకట్టు పెట్టి ఆంధ్రబ్యాంక్, ఇండియన్ బ్యాంకుల నుండి లక్షలకొలది అప్పు తీసుకున్నారు. ఇటీవలపందాలా అమ్ముగా వచ్చిన రు 40లక్షలను తమ స్వంత ఖాతాలో జమ వేసుకున్నారు.

రైతులకు చెల్లించడానికి మాత్రం డబ్బు లేదంటున్నారు.

ఈ పన్నాగాన్ని భగ్నం చేయడానికిగాను తక్షణం ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతులకు బకాయిలు చెల్లించేటట్లు చూడాలి. ఉద్దేశ పూర్వకంగా ఫ్యాక్టరీని దివాళాస్థితికి తెచ్చిన యజమానులపై చర్య తీసుకోవాలి.

చల్లపల్లి షుగర్స్‌ను తక్షణం ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆర్థిక పరిస్థితి పరిశీలనకు ఒక కమిటిని నియమించటమూ అవసరం.

రాష్ట్రంలోని దాదాపు అన్ని పంచదార ఫ్యాక్టరీలు ఇదే విధంగా సకాలంలో రైతాంగానికి డబ్బు చెల్లించటం లేదు. పామర్రుకోటలోని ఫ్యాక్టరీ కంపెని దాదాపు రు. 17 లక్షలు బకాయి వున్నట్లు చెరకు ఉత్పత్తిదారుల సంఘ కార్యాచరణ సమితి తెలుపుతున్నది.

ఎన్నో ఆశలు పెట్టుకొని, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, పెట్టుబడులు పెట్టిన రైతాంగం డబ్బు చేతికి రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారు ప్రభుత్వం చట్టప్రకారం గట్టి చర్యలు తీసుకోకపోవడమే యిందుకు కారణం.

రైతాంగంతోపాటు కార్మికుల్ని వినియోగదారుల్ని దోచుకుంటున్న ప్రైవేటు యజమానుల ఆట కట్టించడానికి పంచదార పరిశ్రమను జాతీయం చేయడమొక్కటే మార్గం. శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వం అందుకు సిద్ధపడుతుందా?

చౌకడిపోల స్థాపనకై దాయబారం

కొత్తగూడెం మహిళా సమాఖ్య ఆధ్వర్యాన

కొత్తగూడెం, ఆగస్టు 4

నిత్యం వగైరా నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరిగి పోతున్నందుకు ఆందోళన వ్యక్తం చేస్తూ, సబ్సిడీ రేట్లపై నిత్యావసర సరుకులను అమ్మేందుకు కొత్తగూడెంలో చౌక ధరల డిపో తెరవవలసిందిగా కొత్తగూడెం మహిళా సమాఖ్య ఆధ్వర్యాన ప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి బ్రిజ్‌వాణి గౌడ్, కొత్తగూడెం మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి మాలతి ఆధ్వర్యాన జూలై 31వ తేదీన ఆర్. డి. వో. కు మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ఉద్వేగంపూర్ణ వివిధ వక్తృతలకు చెందిన మహిళలు వాల్గొన్నారు. కొత్తగూడెంలోని ప్రధానవీధుల్లో ప్రదర్శనలకు అరేండి పి అరీపకు చేయుచున్నారు.

తర్వాత విల్లాగ్రేస్ కాన్వెంట్ శ్రీమతి మూర్తి లక్ష్మీరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీమతి బ్రిజ్‌వాణి ప్రసంగించారు.

రోజురోజుకి పెరుగుతున్న ధరలు

ఆళ్ళగడ్డలో

ఆళ్ళగడ్డ, ఆగస్టు 4

కేంద్ర బడ్జెటు ఆనంతరం ఆళ్ళగడ్డలో రోజు రోజుకి పెరుగుతున్న ధరలపట్ల ప్రజల వీరం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బడ్జెటుకు పూర్వం ఒక్క కూపాయి జరిమున్న కిలో నిమ్మం బడ్జెట్ తరువాత 182 పైసలకు, 60 పైసలున్న ఎర్ర గోధుమలు ధర కిలో పైసలు, 110 పైసలున్న బెల్లం ధర 180 పైసలకు, 164 పైసలున్న ఎత్తారి ధర 190 పైసలకు పెరిగాయి

ఈ ధరల పెరుగుదలకు పేద ప్రజానీకం తల్లడిల్లి పోతున్నారు. (యు. వి.)

కమ్యూనిస్టు పార్టీకి పెళ్ళికానుక

కరీంనగర్, ఆగస్టు 4

కందుకూరు తాలూకా నిడిగొండ గ్రామానికి చెందిన గత నెల 24 న జేరేశ్ శ్రీ లింగారెడ్డి కొమరయ్య గారి మూడవ కుమార్తె సౌందర్యకు మారిశ్ పుత్రుడు విజాతా జరిగింది ఈ సందర్భంగా వరుడు కూడు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కి రు. 116/- విరాళం ఇవ్వబడింది.

పెద్దాపురం చేనేత సొసైటీ అధ్యక్షుని చట్టవిరుద్ధచర్య

సొసైటీ జనరల్ బాడీలో ఓటింగ్‌కు పెట్టకుండా తన తీర్మానం నెగ్గినట్లు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

పెద్దాపురం, ఆగస్టు 4

పెద్దాపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ ముప్పన వీరరాజు (మార్క్సిస్టునాయకుడు) చేనేత సహకార సంఘం జనరల్‌బాడి సమావేశంలో సభ్యులు తీసుకు వచ్చిన సవరణ ఓటింగుకు పెట్టకుండా - సవరణ గెలుస్తుందనే భయంతో నిరంకుశంగా ప్రవర్తించి, తనతీర్మానం మాత్రం ఆమోదింపబడినట్లు ఓటింగుకు పెట్టకనే అక్రమంగా ప్రకటించాడు.

పెద్దాపురం చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం గత నెల 31 వ తేదీన జరిగింది. సంఘార్థజులు మార్క్సిస్టు నాయకుడు శ్రీ ముప్పన వీరరాజు అధ్యక్షతన వహించారు.

సంఘ పాలకవర్గంయొక్క పదవీకాలం రెండు సంవత్సరాల నుండి 3 సంవత్సరాల వరకు పొడిగించుటకు బైలా సవరణ చేయుటకు యీ సమావేశం ఎన్నుకు చేయుచుంది.

ఈ సంఘ పాలకవర్గం పదవీకాలం అక్టోబరులో ఆరవవుతుంది. శ్రీ ముప్పన వీరరాజు ఎరిపాలనా కాలంలో సంఘ ఆస్తి సుమారు 20 వేల రూపాయలకన్నా దురాగా అయింది

శ్రీ సక్కిన సంవత్సరి అధ్యక్షులుగావున్న కాలంలో 120 మగ్గాలు క్రమబద్ధంగా పని చేసేటివి. కాని యిప్పుడు 25 మగ్గాలకంటే పనిచేయడంలేదు వాటికైనా సకాలంలో పనులు, మజూరీలు అందడంలేదు

నెలకు సుమారు గుమార్తాల జీతాలు వగైరాక్రింద రు. 600 ఖర్చు అవుతున్నది. కొట్లో పనులేదు డిపార్టుమెంటువారిని మెప్పించుటకు సొసైటీ ఆస్తి దుర్వినియోగ పర్చుటకు బోగస్ ప్రొడక్షన్ సృష్టించుతున్నారు. నూలు కొన్నట్లు, మగ్గాలకు యిచ్చినట్లు సృష్టించి ఎక్కువ ప్రొడక్షన్ అని విధంగా చూపించి రిబేటు, రంగులు, రసాయనాలు కాజేస్తున్నట్లు ప్రజలలో అనుమానాలున్నాయి

శ్రీ బళ్ళ అప్పారావు జనరల్‌బాడీలో తన సవరణ ప్రతిపాదించి ఓటింగుకు పెట్టమని కోరారు. ఈ సవరణ ఓటింగుకు పెడితే గెలుస్తుందనే భయంతో అధ్యక్షులు తన పంచత్వరాల వరకు పాలకవర్గం అధికారంలో వుండునట్టి తన తీర్మానం ఆమోదించినట్లు ప్రకటించారు. అందుపై పెద్దాపురి సభ్యులు లేచి నిగ్గదీయగానే నెమ్మదిగా తన అసమర్థతతో సభనుండి జారుకున్నాడు.

ఇదే తీర్మానం గత మే నెలలో జనరల్ బాడీ సమావేశంలో యిదే విధంగా ఓటింగుకు పెట్టకుండా నిరంకుశంగా ఆమోదించినట్లు రాయించాడు. అందుపై సంఘ సభ్యులు చేనేత అధికారుల ఫిర్యాదు చేయగా వారు విచారణచేసి, ఆ తీర్మానాన్ని రద్దు చేశారు. అందుపై మళ్ళీ యీ సమావేశం ఎన్నుకు చేయవలసింది

ఓటింగుకు పెట్టకుండా నిరంకుశంగా మరొక సంవత్సరం పదవీకాలం పొడిగించుకొనుటకు చేసిన తీర్మానం రద్దు చేసి అధ్యక్షులే నియమిత కాలంలో సొసైటీకి ఎన్నికలు జరిపించ వలసినదిగా జనరల్ బాడీలో మెజారిటి సభ్యులు తీర్మానంచేసి చేనేత అసిస్టెంట్ రిజిస్ట్రారు తెలియజేశారు.

ఈ పాలకవర్గం దరాయిదారు అగుట వలన డిపార్టుమెంటువారు యిచ్చిన వరకానే నోటీసు యిచ్చారు. అదేగాక నీకు అక్రమ పాలనపై విచారణచేసి. హైదరాబాదులోని చేనేత రిజిస్ట్రారు వంపడం జరిగింది. కాని యింతవరకు అధికారులు దీని విధమైన చర్య తీసుకోలేదు.

పోలీసు అధికారిపై విచారణకు డిమాండ్

భద్రాచలం కమ్యూనిస్టు సమితి ప్రకటన

భద్రాచలం, ఆగస్టు 3

భద్రాచలం తాలూకా కన్నాయిగూడెం పంచాయితీలోని గిరిజనులను అక్రమంగా అరెస్టుచేసిన భద్రాచలం పట్టణ పోలీసు అధికారులను వెంటనేసదిలీచేసి, ఆ పనులపై న్యాయ విచారణ జరిపి, వారిపై తగుచర్య తీసుకోవలసిందిగా భద్రాచలం పట్టణ కమ్యూనిస్టు సమితి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది:

ఆ ప్రకటనలో యిలా యిలా తెలియ చేసింది.

చింతలగూడెం రైతులు శ్రీ దుంపా వీరయ్య అనే గిరిజన వాలేరు తమను బాకీ వున్నాడనే నెపంతో, అంజీ కొడుకు తుండిగా, లక్ష్మిపురం గిరిజనులు కొందరు వీరయ్యను పట్టుకుండడానికి విశ్యారు. వీరిలో కొందరు ఎంపిడియో సభ్యులు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కూడా వున్నారు. ఆ రైతులు వీరిని కూడా తిట్టారు కొట్టారు.

ఈ పనులపై భద్రాచలం పోలీసు స్టేషనులో రెండుసార్లు రిపోర్టు యిచ్చాం. యింతవరకు వారిపై ఎటువంటి చర్యా తీసుకోలేదు. జిల్లా పోలీసు అధికారి భద్రాచలం క్యాంపు పర్యటనప్పుడు పై పనులపై బహిరంగంగా తెలియజేశాం.

ఇంత జరిగినా కొందరాయాలను క్షేమంగా వుండా ఫిర్యాదులను తీసుకు చేసి జరగకుండా చేయడం ఎక్కువ. వీరికి దొంగతనాలు వత్తిడి నివ్వడం భద్రాచలం పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆచారి పోలీసు సూపరింటెండెంటు వెళ్ళగా, వీరికి అక్కడ కార్యకర్తలు సమ్మె సంపూర్ణంగా తమకు రిట్రీనలు జరిపించి, భద్రాచలం సబ్‌జైలు పెట్టినట్లు శ్రీ సుందర నరసింహారావు, శ్రీ దొమ్మేటి సాంబమూర్తిగార్లను ఇంతవరకు తిరిగి పనులకు రానీక తీసుకోలేదు

ప్రజల్లో ఉద్వేగాలు అనుకున్న అనుకున్న పోలీసులో కొట్టుద్వారా తర్కతీసుకోనవలసి వస్తుందని పంచాయితీ రాజ్ కార్యదర్శికి, జిల్లా కలెక్టరుకు, మిగిల్లూరు పనికి అధ్యక్షులు నోటీసులు యివ్వబడ్డాయి

మొగల్లూరు సమితి. జిలా సరిపక్ అధికారులనుండి తక్షణం రిపోర్టులనుకోరుతూ జిల్లా కార్యదర్శి ఉత్తరాలు పంపారు

మొగల్లూరు సమితి అధ్యక్షులు సర్వాపు సంతోష్ ప్రతిపక్ష స్థానాలను గట్టిగా పనిచేయడానికి ఆ పనులపై తీసుకోవలసిన చర్యలు అధికారులకు తెలియజేస్తారని తెలిపారు.

ప్రజల్లో ఉద్వేగాలు, పోలీసు పనిపాలు వ్యతిరేకంగా వున్నందున మొత్తం ఫైలును గమనించి అధ్యక్షులు అరెస్టు తొలగించవలసిందిగా తెలియజేస్తారు.

ఈ సమయంలో ప్రజాస్వామ్యం జోక్యం చేసుకొని ఎట్టకేలకు వ్యవహరిస్తున్న సంగతి అధ్యక్షులవారు తెలుసుకోవలసిన వారు ప్రజలు కోరుతున్నారు

నర్సాపురం తాలూకా ప్రజల ఇబ్బందులు

నర్సాపురం, ఆగస్టు 4

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం తాలూకాలో వరుసగా అయిదు సంవత్సరాలు వర్షాలు తిన్నాయి. అందువలన యీప్రాంతం రైతాంగం అస్తవ్యస్తమైపోయింది తిరిగి తిండిగింజలు లేక వ్యవసాయానికి పెట్టుబడులు లేక దిన్ని హీయమాన స్థితిలో వుంది.

వ్యవసాయ కార్మికులకు పనులులేవు. రు. 1.50; 2.00 మించి కూలి యివ్వడం లేదు ఇటీవల కాలంలో యీ ప్రాంతంలో ఇలువంటి అధ్వాన్న స్థితి ఎన్నడూ నిర్వచ లేదు

ఈ దుస్థితిని ప్రభుత్వం దాలా తక్కువగా అంచనా వేస్తున్నట్లు కన్పిస్తున్నది. నర్సాపురంలో 4 దురాణాలు, మొగల్తూరులో 3 దురాణాలు మిల్లర్లద్వారా బియ్యం అమ్మడం చూస్తే తాలేళ్ళకు గొర్రెల్ని అమ్మగించినట్లుగా వుంది.

ఇబ్బడిదైనా ప్రభుత్వం అసు పిత్యం పెరుగుదల్ని ధరల్ని అదుపులో పెట్టడంతో పాటు కనీసం ప్రతిపాదుకు ఒక చొప్పున కేంద్రం ఏర్పాటుచేసి కిలో బియ్యం 87 పైసలకు అమ్మించడం అవసరం

మెంగల్తూరు సమితి అధ్యక్షుని చట్టవిరుద్ధచర్యలు

నర్సాపురం, ఆగస్టు 4

నమ్మె సంప్రదాయంలో తొలగించిన వారి సంఖ్యను ఎవిధమైన కక్షసాధింపు తర్కలు లేకుండా వెంటనే నమోలోకి తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించి సుమారు రెండు నెలలు గడిచినప్పటికీ మొగల్తూరు సమితి అధ్యక్షులు శ్రీ చెగొండి సత్యనారాయణమూర్తి ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు.

నమ్మె సందర్భంలో తొలగించిన శ్రీ సుందర నరసింహారావు, శ్రీ దొమ్మేటి సాంబమూర్తిగార్లను ఇంతవరకు తిరిగి పనులకు రానీక తీసుకోలేదు

ప్రభుత్వ ఉద్దేశ్యాలు అనుకున్న అనుకున్న పోలీసులో కొట్టుద్వారా తర్కతీసుకోనవలసి వస్తుందని పంచాయితీ రాజ్ కార్యదర్శికి, జిల్లా కలెక్టరుకు, మొగల్తూరు సమితి అధ్యక్షులు నోటీసులు యివ్వబడ్డాయి

మొగల్తూరు సమితి. జిలా సరిపక్ అధికారులనుండి తక్షణం రిపోర్టులనుకోరుతూ జిల్లా కార్యదర్శి ఉత్తరాలు పంపారు

మొగల్తూరు సమితి అధ్యక్షులు సర్వాపు సంతోష్ ప్రతిపక్ష స్థానాలను గట్టిగా పనిచేయడానికి ఆ పనులపై తీసుకోవలసిన చర్యలు అధికారులకు తెలియజేస్తారని తెలిపారు.

ప్రజల్లో ఉద్వేగాలు, పోలీసు పనిపాలు వ్యతిరేకంగా వున్నందున మొత్తం ఫైలును గమనించి అధ్యక్షులు అరెస్టు తొలగించవలసిందిగా తెలియజేస్తారు.

ఈ సమయంలో ప్రజాస్వామ్యం జోక్యం చేసుకొని ఎట్టకేలకు వ్యవహరిస్తున్న సంగతి అధ్యక్షులవారు తెలుసుకోవలసిన వారు ప్రజలు కోరుతున్నారు

హరిజనులకు మంజూరైన ప్లాట్లు స్వాధీనంలో జాప్యం

ఉయ్యూరు, ఆగస్టు 3

ఉయ్యూరు హరిజనులకు మంజూరైన ఇళ్ళస్థలాలు స్వాధీనం చేయుటంలో కేవలం రాజకీయ దురుద్దేశంతోనే జాప్యం అవుతున్నదని కృష్ణాజిల్లా కలెక్టరుకు యిచ్చిన మెమొరాండంలో కాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పేనమహరి కృష్ణమూర్తి తండించారు.

జూలై 28 న కృష్ణాజిల్లా కలెక్టరు ఉయ్యూరు వచ్చిన సందర్భంలో యీ మెమొరాండం యివ్వడం జరిగింది.

ఆ మెమొరాండంలో ఇలా వుంది.

ఉయ్యూరులో హరిజనులకు ఇండ్లస్థలాలు జూలై 3 ఎకరాల 59 సెంటు 1958 నవంబరు 26 న మంజూరు చేశారు. 1956 లో యీ భూమిలోని 77 ప్లాట్లకు 67 ప్లాట్లు హరిజనులకు స్వాధీనం చేశారు. మిగిలిన 20 ప్లాట్లు ఖాళీగా వుండాయి. ఈ 20 ప్లాట్లు తమకు యిప్పించాల్సిందిగా 20 మంది మహిళలు పేరున ఈ 10 సంవత్సరాల ముందే అనేక సార్లు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, తహశీల్దారు మారారు. కాని ఈ సమస్యను ఎవరూ పట్టించుకోలేదు.

చివరకు ఈ సంవత్సరం మార్చి 23న పై 20 మందికి కూడా ఆ ప్లాట్లు యిచ్చేందుకు తహశీల్దారు ఉత్తర్వులిచ్చారు. కాని స్వాధీనం చేయకుండా జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయానికి పంపారు. అక్కడికి వెళ్ళి తర్కుకోగా మంత్రి శ్రీ పెద్ద మాదు ఎందుకారన్నారు పంచాయితీ ఎన్నికలు జరిగాయి సమితి ఎన్నికలు సాగినాయి శ్రీ కాకాని రామమోహనరావు సమితి అధ్యక్షులు అయ్యారు

ప్రభుత్వం హరిజనులకు పెద్దన నిర్మాణం చేస్తున్నది. ఈ 20 మందికి కొందరు శ్రీ రామమోహనరావును కల్సుకుని పెద్దన నిర్మాణం పదిరోజుల్లో పూర్తయి 200 లు కట్టుటకు సిద్ధంగా వున్నామని, తమకూడా పెద్దలు కట్టించవలసినవని కోరారు.

ఆయన ఎట్లా తెచ్చుకుంటే పెద్దన నిర్మించి యిస్తామన్నారు. కాని ఆదరణతో ఆ ప్లాటులను స్వాధీనం చేయకుండా, ఎట్లా లిస్కుకుండా కూడానే "తమ మాట వింటారను కునే వారికి మాత్రం ఆ పద్ధతికి విరుద్ధంగా పెద్దలు నిర్మించారు.

ఇంకా కొంతమందికి ప్లాట్లు స్వాధీనం చేయకుండా, వట్టాలు యివ్వకుండా అలాగే వుండారు అని ఆ మెమొరాండంలో వివరించారు.

దానిపై కృష్ణాజిల్లా కలెక్టరు అయా ప్లాట్లు చూశారు. వెంటనే పట్టాలిచ్చివ్వాలంటూ డిప్యూటీ కలెక్టరీకు చెప్పారు. జరిగిన అన్యాయాలు సరిచేసేందుకు ప్రభుత్వం పట్టాలిస్తున్నారు.

రాళహస్తి తాలూకాలో

మాదమాల హరిజనులపై సర్పంచ్ దౌర్జన్య చర్యలు

తమకు న్యాయం కలుగ జేయాలని ప్రభుత్వానికి హరిజనుల విజ్ఞప్తి

కాళహస్తి, ఆగస్టు 4

కాళహస్తి తాలూకా యాలవేడు పంచాయితీ సర్పంచ్ శ్రీ సి. కృష్ణారెడ్డి మాదమాల హరిజనులపై దౌర్జన్య చర్యలు అమలు జరుపు తున్నాడు.

యాలవేడు పంచాయితీ సర్పంచ్ శ్రీ సి. కృష్ణారెడ్డి పంచాయితీ ఎరియాలో వున్న బంజరు భూములకు తన యిండిలోని వారి పేర, బంధువుల పేర పట్టాలు పొందాడు. అంతేగాక యింకా మిగిలిన భూములను తన స్వంత భూములుగా ఎంచి విక్రయం చేశాడు. యీ విషయం యాలవేడు హరిజనులు, వ్యవసాయ కార్మికులు ప్రతిపక్షం వారు ప్రభుత్వాధికార్లకు వివరణ ఇచ్చినా వారు స్పందించలేదు. ఇదే పంచాయితీలోని మాదమాల గ్రామహరిజనులతమకు నివేశన స్థలాలకు, ఇండ్లకు పట్టాలు యివ్వమని తహసీల్దారుకు అర్జీలు పెట్టుకొన్నారు.

జూలై 31 వ తేదీ కాళహస్తి తహసీల్దారు వచ్చి విచారించి న్యాయమైన హరిజనుల కోర్కెలు తీర్చుతామని చెప్పిపోయారు!

తహసీల్దారు ఈనెలవరిపోగానే సర్పంచ్ శ్రీ చెలికం కృష్ణారెడ్డి హరిజనులను బూతులు తిడుతూ "మీకు ఎవరు అర్జీలు పెట్టారో చూస్తాం" అని దాడికి బయలుదేరాడు

మామూలు గ్రామప్రజాస్వామ్యం కుటుంబాలలోని వారిని కొంతమందిని, గూండాలు కొంత మందిని పోగుచేసుకొని హరిజనుల తమ ఇళ్ళనుండి బయటకువచ్చి దారులు అడ్డగించి వచ్చిన పైతం బీడ పొలాలోని రావివ్వకుండా బెదిరించి విరుచుకుపడ్డారు.

హరిజనులున్న పొలాల్లోకి కూడా పోలీ వ్యక్తులుండాలన్నారు జరిపించుకున్నాడు జూలై 31 వ తేదీన సర్పంచ్ శ్రీ సి కృష్ణారెడ్డి కొంతమందిని వెంబడిట్టు కొని వెళ్ళి శ్రీ వడ్ల చినరాజయ్య అనే హరిజనుణ్ణి కొట్టారు. హరిజనుడు కాళహస్తి సెకండ్ క్లాసు జుడీషియల్ మేజస్ట్రీటు కోర్టులో దావా వేశాడు.

తమకు జరిగిన అన్యాయాలను జిల్లా కలెక్టరుకు, జిల్లా పోలీసు సూపర్నెంటుకు హరిజనులు టెలిగ్రాములు ఇచ్చారు. కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ శివయ్యకు, ప్రదేశ్ రైతు సంఘాన్ని ముఖ్యమంత్రికి, హోంమంత్రికి టెలిగ్రాములు నక్సలు వంపబడ్డాయి

రోజు రోజూకూ సర్పంచ్ కృష్ణారెడ్డి దుర్మార్గం మితిమీరిపోతున్నవి. కాన, అతడు కారణం చెందనే తోడ్పాటు చేసుకొని హరిజనులకు న్యాయం కలిగించాలని అలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి. రామకృష్ణ జిల్లా ఒక ప్రకటనలో కోరారు.

'బ్లాక్ బిల్లు'ను ఉపసంహరించాలి

కె. సి. పి అండ్ కె. ఐ. సి వర్కర్స్ యూనియన్ కార్యవర్గం డిమాండ్

ఉయ్యూరు, ఆగస్టు 3

పారిశ్రామిక సంబంధాల బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేస్తూ కె. సి. పి. అండ్ కె. ఐ. సి వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం యూనియన్ అధ్యక్షులు శ్రీ గంగిరెడ్డి వెంకట్రామయ్య అధ్యక్షతన ఘనంగా జరిగింది. యూనియన్ ప్రచార కార్యదర్శి 'బ్లాక్‌బిల్లు' వల్ల కార్మికులకు కలిగే నష్టాలను వివరించారు. యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. జాతంరాజు రెండవ వేదికపై నిరాహారదీక్ష అమలు జరపడంలో జరిగిన లోపాలు వివరించారు.

రెండవ వేదికపై నిరాహారదీక్ష ఉయ్యూరు పంచాయితీ ఫ్యాక్టరీలను ప్రజలు ఘనంగా అమలు పర్చలేదని, ఏడేమింటు చేయడంలో చాలా అవకతవకలు జరిగాయని, మేనేజ్‌మెంటు జి ఎస్. టి. యు సి నాయకులతో లాలూపేట కొద్దిమందికి కొద్ది లాభాలు చూపెట్టి, చాలామందికి కావాల్సిన న్యాయం చేకూరని మరో తీర్మానంలో అండించారు.

ప్రభుత్వం, కార్మికులు పరిశీలించి ఈ అన్యాయాన్ని తొలగించాలని ఆ తీర్మానంలో కోరారు.

పెచ్చుపెరిగిపోతున్న రెడ్లవాడ భూస్వామి గూండా చర్యలు

నర్సరావుపేట, ఆగస్టు 3

పరుగుగల్‌జిల్లా, నర్సరావుపేట తాలూకా రెడ్లవాడ భూస్వామి శ్రీ విజయకుమారి రావు గూండా దర్పాలు పెచ్చుపెరిగిపోతున్నాయి

గత నెల 29 న పల్లాపలు దర్శా అనే లంబాడీ అతనికి చెందిన 20 మేకలు అతని స్వంతంచేసుకొనే మేస్తుండగా శ్రీవిజయకుమార రావు తన డిటెక్టివ్‌ను పంపి ఆ మేకలను తన ఇంట్లో రహించాడు. వాటిలోపాటు మరి కొందరికిచెందిన మేకలుకూడా తన ఇంట్లోకి తోలించి, విచ్చలవిడి దర్జాచేసిన మేకలను మాత్రం వుంచుకొని మిగిలిన వాటిని వదిలి పెట్టాడు.

30 వ తేదీన ఆ 20 మేకలను పంచెం దొడ్డిలో పెట్టి రక్షిస్తున్నాడు.

దీనంతటికి కారణం నరసరావుపేట తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీబుర్రా విశ్వనాథ దర్శాను అనుకూలంగా వుండడమే.

శ్రీ దూర్వాశోపాలు మరో 7 గురితో ఈ భూస్వామికలిగిన తేలు పెట్టాము. అందువలన గాను దూర్వాశ తరపువున్న ప్రజలను లొంగ తీసుకునే దుర్బుద్ధితో ప్రజలను కొట్టడం, వారికి చెందిన పశువులను నిర్బంధించడం లాంటి గూండా దర్శాలు జరిపిస్తున్నాడు.

ఈ భూస్వామి గూండాయిజానికి దొడ్డ నగరం, రెడ్లవాడ గ్రామాల ప్రజలు భయ భ్రాంతులవుతున్నారు. ఈ గూండా దర్శాల గురించి పోలీసు అధికార్లకు తెలియజేసినదం కూడా జరిగింది

ఈ భూస్వామి గూండాయిజానికి దొడ్డ నగరం, రెడ్లవాడ గ్రామాల ప్రజలు భయ భ్రాంతులవుతున్నారు. ఈ గూండా దర్శాల గురించి పోలీసు అధికార్లకు తెలియజేసినదం కూడా జరిగింది

ఈ భూస్వామి గూండా దర్శాలను జిలాలా కమ్యూనిస్టు సమితి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది.

శ్రీ కాకుళం తంతి-తపాలా ఉద్యోగుల సంయుక్త సమావేశం

శ్రీకాకుళం, ఆగస్టు 3

తంతి, తపాలా ఉద్యోగుల సమాఖ్య స్థానిక అనుబంధ సంస్థల సంయుక్త సమావేశం శ్రీ ఎం. రామ్. గుప్తా అధ్యక్షతన జూలై 28న జరిగింది. ఈ సమావేశం 1 గంటకు ప్రారంభమై 4 గంటలదాకా జరుగుతూ తాలూకా ఉద్యోగుల సంఘాల్ని శ్రీ తత్వ ఉద్యోగస్థ. అగ్రనాయకుడు శ్రీ గంగరాజు, శ్రీ అప్పారావు ప్రసంగించారు.

గ్రామ కమ్యూనిస్టు శాఖా మహాసభలు

(శేష పేజీ తరువాయి)

చ్చారు.

గుండ్లపల్లి శాఖ

గుండ్లపల్లి శాఖా మహాసభ జూలై 29 న శ్రీ జూపల్లి సర్పయ్య అధ్యక్షతన జరిగింది. తాలూకాకమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆర్. మల్లేశం రాజకీయ రిపోర్టిచ్చారు.

శ్రీ జి. యాదగిరి శాఖా కార్యదర్శిగా, శ్రీ నూదగని నారాయణ సహాయ కార్యదర్శిగా, మరో 7 గురితో కమిటీ ఎన్నికైంది. తాలూకా మహాసభకు 5 గురు ప్రతినిధులను ఎన్నుకున్నారు.

వడాయగూడెం శాఖ

వడాయగూడెం శాఖా మహాసభ జూలై 30 న శ్రీ మాటూరి సర్పయ్య అధ్యక్షతన జరిగింది. తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆర్. మల్లేశం రాజకీయ రిపోర్టిచ్చారు.

శ్రీ నీల లచుమయ్య శాఖా కార్యదర్శిగా, శ్రీ బెస్త రామయ్య సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

చినమల్లం శాఖ

నర్సాపురం తాలూకా చినమల్లం గ్రామ శాఖా మహాసభ జూలై 27 న జరిగింది.

శ్రీ ఉప్పలపల్లి వెంకటరెడ్డి కార్యదర్శిగా, శ్రీ సుబ్బారావు సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

అదిక దరలను అదుపులో పెట్టాలని, అడవి బంధువులకు పట్టాలివ్వాలని కోరుతూ తీర్మానించారు.

కొమ్ముచిక్కల శాఖ

కొమ్ముచిక్కల గ్రామ శాఖా సమావేశం జూలై 30 న శ్రీ గుంటూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.

నర్సాపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ ఈనెల 7, 8 తేదీలలో జరపాలని తీర్మానిస్తూ, పార్టీ సభ్యులు చందాలు వారీగా మహాసభకు పంపాలని సమాలు చేయాలని కార్యక్రమం తీసుకున్నారు.

శ్రీ బి ఎస్. రాజు, శ్రీ సెక్కంటి సుబ్బారావు సమావేశానికి హాజరయ్యారు.

దెందులూరు శాఖ

ఏలూరు తాలూకా దెందులూరు గ్రామ శాఖా మహాసభ జూలై 27న శ్రీ కె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పులవర్తి విజయసారథి రాజకీయ రిపోర్టిచ్చారు.

శ్రీ సంపింగ కృష్ణారావు శాఖా కార్యదర్శిగా, శ్రీ బంగారు అప్పారావు సహాయ కార్యదర్శిగా 11 మందితో నూతన కార్యవర్గం ఎన్నికైంది.

పాడిపోయిన వెంటనే దెబ

21 జిల్లాల్లో కరువు పరిస్థితులు: కలెక్టర్ల నివేదిక

శిస్తు, తక్కావీరుణాల వసూళ్ళ నిలుపుదలకై శాసన సభలో శ్రీ రాజేశ్వరరావు డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 3

గత కొద్ది నెలలుగా ఎక్కడా వర్షాలు పడనందువల్ల మొత్తం రాష్ట్రం మంతటా భూమి పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని పేర్కొంటూ 21 జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి అందచేసిన నివేదికలను ఈరోజు రెవిన్యూమంత్రి శాసనసభ ముందుంచారు.

కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ఆ సందర్భంగా ప్రసంగిస్తూ రాష్ట్ర మంతటా భూమి శిస్తు తక్కావీ రుణాల వసూళ్ళను నిలుపుచేయాలని డిమాండ్ చేశారు.

అడవుల్లో కర్రల దోపు వ్యాపారాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని చౌక డిపోలను నెలకొల్పాలని ఆయన సూచించారు.

10 రోజుల లోగా వర్షాలు పడితే పరిస్థితి అంతా నష్టంగా వుంటుంది లెమ్మని కలెక్టర్ల నివేదికలో ఉన్న అలసత్వంతో కూడిన సంతృప్తికర భావాల పట్ల ప్రభుత్వం జాగ్రత్త వహించాలని శ్రీ రాజేశ్వరరావు హెచ్చరించారు.

కరువు పరిస్థితి విషయమై ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని చర్చలో పాల్గొన్న అన్ని పార్టీల సభ్యులు డిమాండ్ చేశారు.

కరువు ప్రాంతాల్లో పర్యటించి ప్రభుత్వానికి తగు సూచన లివ్వడానికి శాసనసభ్యుల కమిటీ నొకదాన్ని ఏర్పాటు చేయాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న కోరారు. ప్రస్తుత క్షామ పరిస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని సిండికేట్ నాయకులు శ్రీ ప్రభ కొట్టుమ్ము విమర్శించారు.

ముందుచూపులేని ప్రభుత్వ ఆహార విధానం మూలంగానే ఆహారధాన్యాల కొరత ఏర్పడిందని, ఈ విషయమై దొంగ వ్యాపారస్తులను, ధాన్యాన్ని నిలుపు వుంచిన వారిని ప్రభుత్వం శిక్షించాలని ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్. రాచమంద్రారెడ్డి అన్నారు.

కౌల్దార్ల ఆత్మ హత్యలు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కృష్ణమురాజు బహదూర్ మాట్లాడుతూ సన్నకారు రైతులు, మధ్య తరగతి రైతులు క్షామ పరిస్థితుల మూలంగా అలవిగాని కడగండ్ల నెదుర్కొంటున్నారని, తమ ప్రాంతంలో కరువు బారలకు తట్టుకోలేని కొందరు కౌల్దార్లు ఆత్మహత్యలు చేసుకొన్న సంఘటనలు కూడా వున్నాయని చెప్పారు.

రాష్ట్రమంతటా ధాన్యం చౌక డిపోలు నెలకొల్పాలని ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వానిలాల్ గోపాలకృష్ణయ్య కోరారు. మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ సత్యనారాయణరాజు కూడా అదే విధంగా డిమాండ్ చేశారు తర్వాత కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ రాజేశ్వరరావు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు.

ప్రతి జిల్లా పరిస్థితిని గూర్చి క్షుణ్ణంగా పరిశీలన జరిపి భూర్యంలోని నీటివనరులను వెలికి తీయడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి క్షామపరిస్థితి అత్యవసర ప్రాతిపదికపై ఎదుర్కొనాలి.

ఆహార ధాన్యాల ప్రయివేటు వ్యాపారం నిర్బంధపరిచి గా సాగుతోంది. కాబట్టి ప్రభుత్వం ధాన్య సేకరణ శాఖను వెంటనే పెంచాలి.

బోనిబుల్ యూనియన్‌లో మొత్తం ఆహార ధాన్యాలలో ధాన్యసేకరణ శాతం 40, చైనాలో 35 శాతం, పుండగా భారతదేశంలో అది 7 శాతం మాత్రమే వుండడం విచారకరం

మిల్లర్లు, భూస్వాములు, పట్టా వ్యాపారస్తులు కలిసి చేస్తున్న ఆహారధాన్యాల బ్లాక్ మార్కెటింగ్ వ్యాపారంగాన్ని మొదలంటా నిర్మూలిస్తే తప్ప ప్రభుత్వం తీసుకున్న ఏ తర్యలూ సఫలం కావని, ప్రభుత్వం చెప్పే "బఫర్ స్టాక్" వట్టి వివాదంగా మాత్రమే మిగులుతుందని శ్రీ రాజేశ్వరరావు హెచ్చరించారు.

జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ సూచనలు

భూమిశిస్తు తక్కావీ రుణాలను వసూలు చేసే సందర్భాలలో బలప్రయోగం ఉపయోగించరాదని తెలుపుతూ జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం సూచనలందచేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈరోజు శాసన సభలో ప్రకటించారు.

నేటి శాసన సభలో "కరువు పరిస్థితి-అధిక ధరలు" అనే సమస్యపై నాలుగు గంటలపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా తెల్పారు.

కరువు ప్రాంతాల్లో పేద వారికి పని చూపించడానికి, వెంటనే కరువు నివారణ చర్యలు చేపట్టడానికి గాను ప్రభుత్వం రు 2 కోట్ల మొత్తాన్ని రెవిన్యూ బోర్డు అప్పగించిందని ముఖ్యమంత్రి తెల్పారు.

మరో ప్రకటన

వ్యవసాయ కార్యక్రమాలకు పనిచేయగించే విద్యుత్ విషయంపై ఛార్జీలను పెంచడానికి తీసుకున్న ప్రతిపాదనలనుకూడా నిలుపుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి ప్రకటించారు

వ్యవసాయ కార్యక్రమాలకు పనిచేయగించే విద్యుత్‌పై యూనిట్ 13 పైసల రేటు మాత్రమే వుంటుందని, ముందు ప్రతిపాదించిన విధంగా 15 పైసలు వుండదని ఆయన స్పష్టీకరించారు.

రాష్ట్రంలో వున్న ప్రస్తుత క్షామ పరిస్థితిని గూర్చి కేంద్రానికి తెలిపామని. కేంద్రం ఉదారంగా సహాయం అందిస్తుందన్నభావం తమ కుందని ముఖ్యమంత్రి సభ్యులకు తెలిపారు.

నిత్యావసర వస్తువుల కృత్రిమ కొరత

శాసనమండలిలో విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 3

భారతదేశంలో గుప్త పెట్టుబడిదారులు రోజు రోజుకూ బలపడిపోతున్నారు. పెట్టుబడిదారులు గుప్త ధనాన్ని రోజు రోజుకు పెంచుకుంటూ, దేశంలో నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్నారు. కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. ఈ వర్గాన్ని అదుపులో పెట్టడానికి తక్షణమే ప్రభుత్వం ప్రస్తుతమున్న నోట్ల మరద్దు పరచాలని రాష్ట్ర శాసనమండలిలో రెండవ రోజు బడ్జెట్ సమావేశంలో పాల్గొంటూ శ్రీ పి. వి. రామారావు ప్రభుత్వ విధానాన్ని నిశితంగా విమర్శించారు.

గుప్తధనాన్ని విపరీతంగా పెంచి, దేశంలోని నిత్యావసర వస్తువులను, గోదాంలలో దాచి కృత్రిమ కొరతను సృష్టిస్తున్న గుప్త పెట్టుబడిదారీ వర్గాలపై తర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం జంకుతున్నది. కారణం ప్రస్తుతం భారతదేశాన్ని పరిపాలిస్తున్నది పెట్టుబడిదారులు గాని, ఇతరులు కాదు కేంద్ర ప్రభుత్వం పెద్దనోట్ల చలామణిని రద్దుచేసే తక్షణమే నిత్యావసర వస్తువుల ధరలు పెరగవని, తద్వారా సామాన్య ప్రజల బాధ విముక్తులు అవుతారని శ్రీ రామారావారి అన్నారు.

గుప్త పెట్టుబడిదారులను అరికట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తేవాలన్నారు. ధరల నరికట్టడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనవని విమర్శించారు.

దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతున్నది. నిరుద్యోగాన్ని నిర్మూలించకుంటే నిస్సహాయ చెందిన యువకులు దేశ ఆర్థిక, సాంఘిక రాజకీయ పరిస్థితులను మార్చగలరని శ్రీ రామారావారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

విద్యా విధానం లోపభూయిష్టంగా వుంది. తెలుగు బోధనాభాషగా చదివినవారికి ఉద్యోగావకాశాలు కల్పించకపోతే మాత్రం మాతృభాషలో చదివిన చదువు వ్యర్థమవగలదు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి ప్రభుత్వ మిచ్చే బ్లాక్ గ్రాంట్స్‌ను పెంచాలి.

10 ఎప్రియల్, మె మాసాలలో సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు వేతనాలివ్వాలని శ్రీ రామారావారి ప్రభుత్వాన్ని కోరారు.

సమసమాజ స్థాపనే మా ధ్యేయమన్న ప్రభుత్వం ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని శ్రీ సింగరాజు రామకృష్ణయ్య అన్నారు.

విద్యా సంస్థలు వ్యాపార సంస్థలుగా తయారయ్యాయి. ప్రతి రంగంలో అవినీతి పెరిగి పోతున్నది.

రోజు రోజుకు పెరిగిపోతున్న అవినీతిని ప్రభుత్వం అరికట్టాలి. ప్రభుత్వం ప్రతిపక్ష రాజకీయపార్టీల పైనే కాక పాత్రికేయులపై కూడా దాడి చేస్తున్నదని శ్రీ రామకృష్ణయ్య అన్నారు.

చర్చ రేపు కూడా కొనసాగుతుంది.

సర్వీస్ కమిషన్ పరీక్షలకు వయోపరిమితి

న్యూఢిల్లీ, ఆగస్టు 3

సర్వీస్ కమిషన్ పరీక్షలు వ్రాయడానికి వయో పరిమితిని 24 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలకు పెంచవలసిందిగా వచ్చిన సూచనను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నకు దేశీయ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ రామ్ నివాస్ మీర్ధా నేడు లోక్‌సభలో సమాధానమిచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఇంద్రజిత్ గుప్తా ఈ సమస్యను లేవనెత్తగా పరిపాలన సంస్కరణ కమిషన్‌పై సిఫారసు చేసిందని మంత్రి చెప్పారు.

ఈ విషయమై నిర్ణయంలో ఇంకా ఎందుకు జాప్యం చేస్తున్నారని శ్రీ గుప్తా ప్రశ్నించారు. పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫార్సులను ఒక పద్ధతిలో పరిశీలిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ సమస్యపై హోంశాఖ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలతో సంప్రదించాల్సి వుందని మీర్ధా చెప్పారు.

పరిపాలనా సంస్కరణల కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం సూత్రప్రాయంగా పైనా అంగీకరించిందా? అని శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నించారు. ప్రత్యేకాంశాలపై అధ్యయనం గలవారికి అవకాశం ఇవ్వాలనే ప్రాతిపదికపై ఈ సిఫార్సు చేయబడిందని మంత్రి అన్నారు. అయితే నిన్న వచ్చినవన్నీ రిపోర్టు చేసుకోవాలనే మరో ప్రశ్న కు సమాధానం చెప్పారు.

పంచాయతీరాజ్ చేంబర్ చేదన దుర్వినియోగం

శాసనమండలిలో మంత్రి శ్రీ తోట రామస్వామి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 3

పంచాయతీరాజ్ నేట్ చేంబరువారు 1969-70 సంవత్సరంలో లక్ష రూపాయలకు పైగా దుర్వినియోగం చేసినమాట వాస్తవమేనని. ఈ విషయంపై విచారణ జరుగుతోందనే. పంచాయతీరాజ్ శాఖ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుచే తనిఖీ చేయించి, లెక్కలు కొనసాగించడం జరుగుతున్నట్లు తెలుసుకోవడం, ఈ విషయాలను వెంటనే అవినీతి నిరోధక శాఖకు ప్రభుత్వం తెలియపరచడం జరిగిందనీ, వారి రిపోర్టుకోసం ప్రభుత్వం వేచిచూస్తోందనీ పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి నేటి శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ యస్. రామకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

1970 ఎప్రిల్ నెలలో పంచాయతీ రాజ్ నేట్ భాండర్‌లో ధనం దుర్వినియోగం అవుతున్నదని, చేంబరువారికి పేరు సప్లయి చేసేవారికి, ప్రింటింగ్ ప్రెస్సులవారివేలలో అవకతవకలున్నాయని వచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా, ప్రభుత్వం పంచాయతీరాజ్ చీఫ్‌అకౌంట్సు ఆఫీసరును యీ విషయాలు తనిఖీ చేయించేందుకు పంపడం జరిగింది.

చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు తమ తనిఖీలో వచ్చిన ఫిర్యాదులు నిజమైనవనీ, ధన దుర్వినియోగం చాలావున్నదని కనుక, అవినీతి నిరోధకశాఖకు యీసమస్యను వప్పగించాలని ప్రభుత్వానికి నివేదించారు. ఆ మేరకు ప్రభుత్వం యీ విషయాన్ని అవినీతి నిరోధక శాఖకు వప్పగించింది. చేంబరు అధికారిని బదిలీ చేయడం జరిగిందని తోట రామస్వామి చెప్పారు.

రాష్ట్ర పంచాయతీ శాఖచే ప్రచురింపబడుతున్న "పంచాయతీరాజ్" పత్రికకు సరఫరాచేసే కాగితాల ధరలు చాలా తక్కువగా వున్నాయి. ప్రింటింగ్ ప్రెస్‌లో పత్రిక కాపీలు చేయవలసినన్ని ముద్రించేవారు కారని చీఫ్ అకౌంట్సు ఆఫీసరు తనిఖీలో వెల్లడైంది. అప్పుడు చేంబరుకు శ్రీ అట్లూరి బాపినీడు అధ్యక్షుడుగాను, శ్రీ రామచంద్రారెడ్డి కార్యదర్శిగానూ వుండేవారనీ, సభ్యులు వేసిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం యిచ్చారు.

ప్రతిపక్ష సభ్యులు వేసిన అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ, చేంబరు అధికారి ధనం తీసుకొనేవాడనే ఆరోపణ విచారణలో ధృవపడిందనీ, పంచాయతీరాజ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరు జరిపిన విచారణలో తేలిన విషయాల రిపోర్టును సభవారికి యివ్వాలనీ, అవినీతి నిరోధకశాఖ వారి రిపోర్టుపై ఆధారపడి చేంబరి అధికారిపై తర్యతీసుకోగలమనీ చెప్పారు.

గుప్త ధనాన్ని అరికట్టటానికి చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3

దేశంలో గుప్తధనం ప్రభావాన్ని అరికట్టటానికి ప్రభుత్వం తీవ్రమైన తర్యలు తీసుకోవలసి వున్నదని ఆర్థిక శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు రాజ్యసభలో తెలియచేశారు.

ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో అదాయపుపన్ను సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. గుప్తధనం ప్రభావాన్ని అరికట్టటానికి తీసుకొనే తర్యలలో ఇది ఒకటని శ్రీ వి. జి. కులకర్ణి ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలిపారు. గుప్తధనాన్ని ఏ విధంగా కూడబెడుతున్న విషయాన్ని స్పష్టంగా తెలుసుకోవాలని. ఈ ధనాన్ని ఏ విధంగా స్థిరాస్తిగా మార్చుతున్న విషయంకూడా ప్రభుత్వం తెలుసుకోవాలని చెప్పారు.

తదనంతర గుప్తధనం ప్రభావాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవడంజరుగుతుందని చెప్పారు.

ఢిల్లీలో ముఖ్యమంత్రి చర్చలు

శాసనమండలిలో ప్రస్తావన

హైదరాబాద్, ఆగస్టు 4

తెలంగాణా సమస్యపై ఢిల్లీలో జరిగిన సంభాషణలపై నేడు శాసన మండలిలో అవర్లో ప్రస్తావన కొచ్చింది.

బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ పర్యటనను శ్రీ రామారావు ప్రస్తావించారు.

తెలంగాణా సమస్యపై ముఖ్యమంత్రి ప్రధాన మంత్రుల సంభాషణల వివరాలు తెలపాలని ఆయన కోరారు. తాను ఢిల్లీ వెళ్ళి రాష్ట్రంలోని దుర్భిక్ష పరిస్థితిని గురించి కేంద్ర నాయకులతో చర్చించి కేంద్ర సాయాన్ని కోరానని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు." నేను ఇతర విషయాలుకూడా చర్చించానని కోండి" అని కూడా ఆయన చెప్పారు.

శ్రీ రామారావారి మాటాడుతూ తెలంగాణపై ఢిల్లీ సంభాషణలను గురించి తెల్పకుండామని ప్రజలు చాలా ఆసక్తితో ఎదురు చూస్తున్నారని వీలైనంత మేరకు చెప్పాలిం చని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి ఇలా అన్నారు:

"నేను ప్రధానమంత్రి శ్రీమతి గాంధీతో ఈ సమస్యపై స్వేచ్ఛగా నిర్మొహమాటంగా చర్చించాను. నా అభిప్రాయాలను వ్యక్తపరిచాను. మొత్తం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర సమైక్యతను కాపాడాల్సిన అవశ్యకతను గురించి చెప్పాను.

లాహోర్‌లో 30 వేల మంది సి. ఐ. ఎ. కిరాయి మూకలు

వాషింగ్టన్, ఆగస్టు 4

లాహోర్ భూభాగంపై అమెరికన్ సామ్రాజ్యవాదుల పట్టును మరింతగా బిగించడానికి 30,000 మందిని సి. ఐ. ఎ. కిరాయి సేనను నియమించారు. అయితే ఇంతవరకూ సాదెట్ లాహోర్ విముక్తి సేనలకూ, ఈశాన్యరాష్ట్ర బలగానికీయుద్ధం జరగలేదు. ఇటీవల అమెరికా పెనెట్ విదేశ వ్యవహారాల ఉపసంఘానికి సమర్పించిన నివేదిక ఎట్టకేలకు ఈ రహస్యాన్ని ధృవీకరించబడింది. దీనికి సంబంధించిన పత్రం నిన్న ఇక్కడ ప్రచురించారు.

ఇటీవల ఇద్దరు ఇండోచైనా నిపుణులు లాహోర్‌లో పర్యటించి ఈ పత్రం తయారు చేశారని అన్నా వార్తా సంస్థ తెలిపింది.

అయితే 'లాహోర్‌లో సి. ఐ. ఎ కోర్యం "కొంచెమే" ఉందని అధికార వర్గాలు ఇంకాగొణుగుతున్నాయి. అయితే వాస్తవానికి లాహోర్‌రాదరికసేనలు దాదాపు ఎమ్‌లేకస్టేనని తెరవెనక నాటకమంతా ఈ 30 వేల గూఢచారులూ గ్యాంగ్ ఆడించేదేనని ఈ పత్రం వెల్లడించింది.

విముక్త ప్రాంతాలుతప్ప ఈ కిరాయి సేనల ఉచ్చు లాహోర్ అంతటా ఉంది. అయితే రాజధాని వియంటియాన్ ప్రాంతంలో మాత్రం ఉండరట.

పాపంలాగా పెరిగినఖర్చు

లాహోర్ అంతటా ఈ యుద్ధాన్ని కొనసాగించడానికి అమెరికా రు. 210 కోట్లు చెల్లించనుంది. ఈ సంవత్సరం ఈ మొత్తం రు. 280.5 కోట్లకు పెరిగింది. అంటే తొమ్మిది సంవత్సరాల క్రితం లాహోర్‌లో అమెరికా యుద్ధోన్మాదులు తమ ఉక్కు పాదం మోపడానికి నిర్ణయించినప్పుడు ఇచ్చిన కేటాయింపులకు 25 రెట్లు ఎక్కువన్నమాట.

ఇంత పెద్ద మొత్తాన్ని పైనిక సంపత్తిని అక్కడి మోహరించడకపోతే రాదరిక ప్రభుత్వం లాహోర్ దేశం మాట అటుంచి వియంతియాన్ చుట్టూ ఉన్న ప్రాంతాన్నయినా స్వాధీనంలో ఉంచుకోగలదో లేదోనని ఇక్కడి వర్గాలు సందేహాలువెలిబుచ్చాయి. అయితే ఇంకా రాదరిక ప్రభుత్వమే పరిస్థితిని అదుపులో పెడుతున్నట్లు భ్రమలు మాత్రం కల్పిస్తున్నారని అన్నా వార్తా సంస్థ తెలిపింది.

"ప్రత్యేకంగా అమెరికాసామ్రాజ్యంమీదనే లాహోర్ ప్రభుత్వం ఇంకా ఆధారపడుతోంది. బహుశా ప్రపంచంలో ఏదేశమూ ఇంతగా ఆధారపడిదేమో" అని ఆ పత్రిక తెల్పగా పలికింది.

అమెరికానుండి రుష్ట తెప్పించాగాయింత సాయం గుమ్మరిస్తున్నప్పటికి 'సైనికదృష్ట్యాహస్తే అక్కడ పరిస్థితి సానాటికీగడ్డాలుపోరోంది. శత్రువు(విముక్త సేనలు)కి ముందుందు అనే విషయం స్పష్టంగా తనిపిస్తున్నది. తని లాహోర్‌లోని అనేక మంది పరిశీలకులు చెప్పుకున్నారు" అని ఆ పత్రిక తెలిపింది.

అభిప్రాయం కూడా ఉందన్నాడు యువకుల్ని రిక్రూట్ చేసుకుంటే సర్వీసులో శిక్షణ పొందడానికి చాలా సమయం ఉంటుందని అన్నారు.

షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతుల వారికి ఈ వయోపరిమితిని మరింత పెంచే విషయం కూడా పరిశీలనలో ఉందని శ్రీ మీర్ధా చెప్పారు.

అపోలో యాత్రికుల శయనం

హ్యూస్టన్ (టెక్సాస్) ఆగస్టు 4

అపోలో యాత్రికులు నిద్రపోవడానికి భూ కేంద్రం అనుమతించడంతో స్కాట్, ఇర్విన్, వార్డెన్‌లు నిద్రకు ఉపక్రమించారు.

అందుకు వారు నిద్రమాత్రలు వాడాల్సిందిగా భూ కేంద్రం తెలిపింది.

అనుకున్నదానికంటే నాలుగున్నర గంటల పాటు నిద్రపోకుండా అదనంగా పనిచేయాల్సి వచ్చింది.

77 కిలోల చంద్రశిలల్ని అపోలో యాత్రికులు చంద్ర ఉపరితలం నుండి సేకరించారు. ఇది ఇర్విన్ వోర్డెన్‌ల బరువుకన్నా హెచ్చు వార్డెన్ బరువు 72 కిలోలు. ఐతే స్కిట్ బరువు మాత్రం 79 కిలోల బరువు వున్నారు.

యాహ్యాఖాన్‌కు సాదత్ లేఖ

కైరో, ఆగస్టు 3

భారత సేనలతో ప్రవేశించిన బంగ్లాదేశ శరణార్థులు తిరిగి తమ స్వస్థలాలకు వెళ్ళేందుకు అనువగు పరిస్థితులను కల్పించవలసిందిగా అవసరాన్ని పేర్కొంటూ అధ్యక్షులు అన్వర్ సాదత్ పాక్ అధ్యక్షులు యాహ్యాఖాన్‌కు ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

బంగ్లాదేశ్ సంక్షోభాన్ని గురించి యాహ్యాఖాన్‌తో సంప్రతింపులు జరపగలనని, గత నెలలో ఈజిప్టులో పర్యటించిన భారత ఆహార శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌కు యిచ్చిన హామీ మేరకు సాదత్ పై విధంగా యాహ్యాఖాన్‌కు లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఇండియాలో మొదటిసారిగా శుభవార్త ప్రాచ్యదేశ Japan model

HUGE SAVINGS FREE WRIST SHARP GUARANTEED 2 YEARS

ప్రపంచ ప్రసిద్ధమైన వాచీ జపాన్ మోడల్ "యషికా" కంపెనీ వస్తువులు ఎప్పుడూ ఎవరూ కనిపెట్టి వుంచని అసాధారణమైన ఆశ్చర్యమైన విచిత్రము. PRICE Rs. 9కి/- ONLY మీకు ఆశ్చర్యమైన గొప్ప అవకాశము. ఇప్పుడార్డ సాంకేతిక పైకాలపై ఇంద్రజాలము మీకు ఆశ్చర్యమైన గొప్ప అవకాశము. ఇప్పుడార్డ సాంకేతిక పైకాలపై ఇంద్రజాలము మీ అభిమాన కేంద్రాలు పనిచేయుచు రోజులో 24 గంటలు ఎక్కడకు వెళ్ళినా ఏదేశమైనా దినమస్తు. అసంఖ్యక సమస్యాన్నత్తి జరిగింది. ఏవిధంగా చూసినా యావత్ప్రపంచము ప్రస్తుతం చర్చించి అద్భుతంగా అభినందించిన అతి చిన్న దైన సాటిలేని గ్రాచిస్టర్ అతి నిష్టమైన మృదువైనది. గ్యారంటీ యివ్వబడిన క్రోమో మైన మిని వీక్ రీస్ట్రాక్టనోలర్కంటే అదనపైన డిజైను. పగలు, శక్తివంతమైనజూపర్ సెన్సిటివ్ సర్క్యూట్‌కూడ్డుపై నడిచేరోల అంచే చిన్న బ్యాటరీ పనిచేస్తుంది. మామూలు మాత్రమే అవసరం. సరిమైన సర్టిఫికేట్ కూడా మీకు అవసరం.

WRIST WATCH TYPE TRANSISTOR

WRITE FOR FREE LITERATURE

YASHICA JAPAN SUPPLIES HARINAGAR ASHRAM NEW DELHI-14

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనులశాఖ (రహదార్లు భవనములు శాఖ)

చిట్ టెండరు నోటీసు

నెం. 10-D3-71

సీలువేసిన టెండర్లు, అర్హతలైన రిజిస్టరు కంట్రాక్టర్లు (సివిలు) వద్ద నుండి ఈ క్రింద తెలుపబడిన పనికి లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై, రహదార్లు భవనములు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ సూపరింటెండింగు ఇంజనీరువారు అపీసునందు, ఈ క్రింద సుదహరించిన పనికి, పనికెదురుగా సుదహరించిన తేదీలలో మధ్యాహ్నము 3-00 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజు మధ్యాహ్నం 3-05 గంటలకు తెరువబడును.

వరుస నెంబరు	పని పేరు	ధరావత్తు సొమ్ము రూ.	ధరావత్తు సొమ్ము ఎవరు భరించాలి కట్టవలసినది	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	పని పూర్తిచేయు కాలము	టెండరు తీసుకొను రోజు	టెండరు దరఖాస్తులను తీసుకొను ఆఖరు రోజు	టెండరు షెడ్యూళ్ల ఇచ్చు రోజులు	పనికి టెండరు పెట్టబడు అర్హతలైన కంట్రాక్టర్లు
1.	గవర్నమెంటు ఇంజనీరింగ్ కాలేజీలో పెరికమ్యూనికేషన్సు బ్లాకు మొదటి అంతస్తు నిర్మించుటకు	3,900	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు భవనములు శాఖ, కాకినాడ	రు. పై 51-50	వంద రోజులు మాసములు	26-8-71	16-8-71	18-8-71 నుండి 21-8-71 వరకు	I, II, III తరగతులు

పెండరు ఫారములు కొరకు ధరఖాస్తులను సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి, రహదార్లు, భవనములు శాఖ కాకినాడ సర్కిలు, కాకినాడ వారికి పెండరు షెడ్యూలు ఖరీదు పి డబ్ల్యు. డి., III అదర్ రెమిటెన్సు శాఖకుపైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు ఎక్కౌంటుకు చెల్లించిన చలానాతో సహా అర్హతను చూపు దాఖలా పత్రములతో పైన సుదహరించిన తేదీ లోపున చేరునట్లు పంపవలెను. పెండరు ఫారములు పోస్టులో ఎంతమాత్రము పంపబడవు.

(సం) సయ్యద్ బాద్షా మొహియుద్దీన్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు డి. (ఆర్. అండ్ బి.),
కాకినాడ సర్కిలు, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజా పనులశాఖ (రహదార్లు మరియు భవనములశాఖ)

చిట్ టెండరు నోటీసు

చిట్ టెండరు నోటీసు నెం. 8-D4-71

సీలువేసిన టెండర్లు అర్హులైన రిజిస్టరు కంట్రాక్టర్లు (సివిలు) వద్దనుండి ఈ క్రింద తెలుపబడిన పనులకు లమ్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై రహదార్లు భవనములు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ సూపరింటెండింగు ఇంజనీరువారి అపీసునందు ఈ క్రింద సుదహరించిన పనులకు ఆయా పనుల కెదురుగా సుదహరించిన తేదీలలో మధ్యాహ్నము 3 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు మధ్యాహ్నము 3.30 గంటలకు తెరువబడును.

వరుస నెంబరు	పని పేరు	ధరావత్తు సొమ్ము రూ.	ధరావత్తు సొమ్ము ఎవరు భరించాలి కట్టవలసినది	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	పని పూర్తిచేయు కాలము	టెండరు తీసుకొను రోజు	టెండరు షెడ్యూళ్ల దరఖాస్తు తీసుకొను ఆఖరు తేదీ	టెండరు షెడ్యూళ్ల ఇచ్చు రోజులు	పనికి టెండరు పెట్టబడు అర్హులైన తరగతి కంట్రాక్టర్లు
1.	విజయవాడ, విశాఖపట్టణము రోడ్డు కి. మీ. 750 (మైలు 441/6 లో మద్రాసు కలకత్తా రోడ్డు) వరహానదిపై నిర్మించిన వంతెనకు ఎప్రోచ్ రోడ్లు చేయుటకు.	5,800	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు భవనములు శాఖ విశాఖపట్టణము	రు. పై 52-50	12 మాసములు	27-8-71	16-8-71	16-8-71 నుండి 23-8-71	మొదటి రెండవ మూడవ తరగతి కంట్రాక్టర్లు
2.	కి. మీ 64/4 నుండి 72/0 భీమునిపట్టణము, సర్వీసపట్టణము రోడ్డు మరియు కి. మీ. 0/0 నుండి 6/0 ఎర్రాదిపాలెం రోడ్డు (మైలు 11/0 నుండి 20/0 అనకాపల్లి మాడుగుల రోడ్డు అభివృద్ధి పనులు చేయుటకు.	12,800	డిటో	52-50	12 మాసములు	27-8-71	16-8-71	16-8-71 నుండి 23-8-71	డిటో
3.	అనకాపల్లి, నర్సీపట్నము రోడ్డు కి. మీ. 0/0 నుండి 11/2 మరియు భీమునిపట్నము, సర్వీసపట్టణము రోడ్డు కి. మీ. 10/1 నుండి 40/6 వరకు (అనకాపల్లి, చిట్టివలస రోడ్డు కి. మీ. 41/4 నుండి 70/4 వరకు) అభివృద్ధి పనులు చేయుటకు.	29,300	డిటో	52-50	18 మాసములు	27-8-71	16-8-71	16-8-71 నుండి 23-8-71	మొదటి రెండవ తరగతి కంట్రాక్టర్లు
4.	కాకినాడ. రాజమండ్రి రోడ్డు కి. మీ. 23 00 నుండి 34 00 వరకు అభివృద్ధి పనులు చేయుటకు.	23,200	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు భవనములు శాఖ, కాకినాడ	52-50	18 మాసములు	27-8-71	16-8-71	16-8-71 నుండి 23-8-71	డిటో
5.	మద్రాసు-కలకత్తా రోడ్డు మైలు 424/1-2 (కి. మీ. 678.8) తుని వద్ద లాండవనదిపై వంతెన నిర్మించుటకు.	28,000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు భవనములు శాఖ, రాజమండ్రి	52-50	15 మాసములు	27-8-71	16-8-71	16-8-71 నుండి 23-8-71	డిటో
6.	మద్రాసు-కలకత్తా రోడ్డు కి. మీ. 678.8 (మైలు 424/1-2) తుని వద్ద లాండవ నదిపై వంతె

రేపటి విడుదలు

ఉదయం ఆటతో ప్రారంభం

ఈ దిగువ కేంద్రములలో

విజయవాడ	శ్రీ రామా, ఊర్వశి (70 ఎం.ఎం. (ఎ.సి)
హైదరాబాదు	సుదర్శన్ (డీలక్సు ఎయిర్ కూల్డ్), రీగల్ మరియు కమల్
సికింద్రాబాద్	పారడైజ్ (ఎయిర్ కూల్డ్)
విశాఖపట్నం	చిత్రాలయ, మనోరమ
గుంటూరు	కృష్ణా పిక్చర్ ప్యాలెస్, శేషమహల్
రాజమండ్రి	జయశ్రీ, అప్సర
నెల్లూరు	వినాయక సినిమా, శ్రీ విజయలక్ష్మి
కాకినాడ	సినిమా మెజెస్టిక్, క్రౌన్ టాకీస్
తెనాలి	గెయిటీ
ఏలూరు	శ్రీ పాండురంగ
విజయనగరం	న్యూ పూర్ణ
భీమవరం	శ్రీ సత్యకృష్ణ
గుడివాడ	గౌరీ శంకర్
మచిలీపట్నం	శ్రీ వెంకటేశ్వర
తణుకు	శ్రీ వెంకటేశ్వర
అమలాపురం	కమలేశ్వర
చీరాల	శాంతి
శ్రీకాకుళం	శ్రీ అంజనేయ
ఒంగోలు	శ్రీ విజయలక్ష్మి
పాలకొల్లు	గజలక్ష్మి ప్యాలెస్
అనకాపల్లి	రమణా పిక్చర్ ప్యాలెస్
తాడేపల్లిగూడెం	రేలంగి చిత్రమందిర్
చిలకలూరిపేట	భాస్కర్ పిక్చర్ ప్యాలెస్
అనంతపురం	శ్రీ వెంకటేశ్వర
కడప	భాస్కర్
కర్నూలు	నేతాజి
తిరుపతి	పళని
బళ్ళారి	మోతిథియేటర్
వరంగల్	సరోజ్
ఖమ్మం	సుందర్
నిజామాబాద్	రమేష్
పర్లాకిమిడి	అలంకార్

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్

అదృష్ట జాతకుడు

నిర్మాత-నటుడు కె. హేమాంబరధరరావు

రాష్ట్ర సంక్షేమ విధుల దుంధకోణం

రాకూర్ హరిప్రసాద్‌పై మరో ఏడు ఆరోపణలు

6 వ నగర మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు

హైదరాబాద్, ఆగస్టు 3

రాష్ట్ర సంక్షేమసంస్థ విధుల దుర్వినియోగము కేసులో నిందితుడు శ్రీ రాకూర్ హరిప్రసాద్ పై రాష్ట్ర నేర పరిశోధక శాఖ వారు నేడు మరి ఏడు అభియోగ పత్రాలు అదనపు నగర మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేశారు.

ఈ అభియోగ పత్రాలలోనే నిందితుడు శ్రీ రాకూర్ హరిప్రసాద్ సంస్థకు నిధి తరుపున నగరములోని రెండు వినోదశాలలు ప్రచురణార్థము యిచ్చిన ప్రకటనలో కమిషన్ వేర రు. 11867 వరకు దుర్వినియోగం చేసినట్లు పేర్కొన్నారు.

నిందితుడు విశ్వభారతి సాంస్కృతిక సంస్థ పేర నెలకు వెయ్యి రూపాయల గౌరవ వేతనం పొందుతున్నాడని, ఆ పేరుతో అతడు విశ్వభారతి కార్యనిర్వాహక వర్గము తీర్మానం చేయలేదు.

ఇదికాక ఆంధ్రప్రదేశ్ శాస్త్ర సంక్షేమ సంస్థ నుంచి 750 రూపాయలు ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సంస్థనుంచి వెయ్యి రూపాయలు గౌరవ వేతనాలుగా పొందాడు. పై రెండు సంస్థలనుండి ఆ పేరుకు గౌరవ వేతనము పొందేందుకు నిందితుడు కృషిచేసి తీర్మానాలు చేయించారని నేరారోపణ పత్రంలో పేర్కొన్నారు.

1970-71 సంవత్సరంలో నిందితుడు విశ్వభారతి సాంస్కృతిక సంస్థ పేరున పండుగ నిమిత్తం రు. 675 లు, ఆయోగి రు. 240 లు యిప్పించినట్లు పేర్కొన్నారు.

1969 వ సంవత్సరం ఆగస్టు నెలలో వీడియో దేశయాత్రకుగాను 26 వేల రూపాయలు నిందితుడు ఇప్పు చేశాడు.

రు. 4981 మేరకు పాలా ప్రేమలకు ఇప్పు చేసినట్లు విశ్వభారతి సంస్కృతి సంస్థ పేరున సుమారుగా 250 నుంచి 300 పాలాలు తను స్వంత బహుమానానికి తీసుకుపోయినట్లని నేరారోపణ పత్రం పేర్కొన్నది.

1970—71 వ సంవత్సరము రు. 2527 మేరకు రెండు అంబాసిడర్ కారులకుగాను నిందితుడు ఇప్పు చేశాడని నెలకు రు. 250 చొప్పున శిబిరంక్షేమ సంస్థనుంచి కారు అద్దెను క్రింద తీసుకున్నారని నేరారోపణ చేశారు.

ఆ విధంగా నిందితుడు విశ్వభారతి సంస్థ సాంస్కృతిక సంస్థ నిధులను రు. 37014 మేరకు దుర్వినియోగం చేసి 403 బి. పి. సి. సెక్షన్ క్రింద శిక్షార్హుడయ్యాడని నేరారోపణ పత్రంలో పేర్కొన్నారు.

1970 వ సంవత్సరం నవంబర్ నెలలో రూ 10749-44 పైసల మేరకు సంక్షేమ నిధి సంస్థ నుంచి ప్రకటనల కోసరము ఇప్పు చూపించారు. సంక్షేమనిధి సంస్థ అలా అ మొత్తాన్ని అనుమతించి వుండలేదు. 1971 సంవత్సరములో జనవరి 25, 27 వ తేదీలలో మూడు ఆంగ్లదినపత్రికలు నిందితుడు ప్రకటనల కోసం 10041-45 పైసలు మేరకు ఇప్పుచూపించారని యీ మొత్తాన్ని కూడా సంక్షేమ సంస్థ మంజూరు చేసివుండలేదు అని ఆ విధంగా నిందితుడు 403 బి.పి.సి. సెక్షను క్రింద నేరస్తుడుగా నేరారోపణ పత్రంలో పేర్కొన్నారు.

1970 వ సంవత్సరం నవంబరు 15 వ తేదీనాడు జరిగిన లాజరీకి పై 034608 నంబరుకు రు. 25 వేల రెండవ బహుమతి వచ్చింది. ఈ నెంబరు టిక్కెట్టును శ్రీనివాస్, వెంకటయ్య అనబడే యిద్దరు వ్యక్తులు వారి స్వాధీనములో ఉంచుకొన్నారు. వారిద్దరు బహుమతిని స్వాధీనంచేసుకోవలసిందిగా ఒక ఉత్తరం రాయగా వారు స్పందించలేదు. వారిద్దరు బహుమతిని స్వాధీనంచేసుకొని వారి స్వంత ప్రయోజనాలకు వినియోగించారని నేరారోపణ పత్రంలో పేర్కొన్నారు.

ఈ విధంగా నిందితుడు 1970—71 వ సంవత్సరములో రు. 46,000 మేరకు నేరపూరిత నమ్మకద్రోహం చేశాడని నేరారోపణ పత్రంలో పేర్కొన్నారు.

ఈ కేసును పోలీసులు, యస్. పి. సిద్ధార్థ నటరాజరావు పేరుతో యీ కొత్త నేరారోపణలు అమలుపరచేందుకు శ్రీ దివాకర్ జెట్టి నాయ్యస్థానంలో మీనాక్షి దర్యాప్తుగా 5 నేడు ప్రారంభించి యిప్పుడు శ్రీ గుండూరావు నాయ్యస్థానానికి అధ్యక్షులు, నగరంలో వివిధ న్యాయస్థానాలు కాలేజీలలో రసాయన శాస్త్ర ఉపన్యాసకులు.

ఆ విధంగా నిందితుడు 120 బి, 403, 109 బి పి. సి. అక్రింద నేరస్తుడని విచారణ ఎదుర్కొంటున్నాడు.

ఈ కేసులో కొత్తగా శ్రీ కె. గుండూరావును కూడా చేర్చారు. నేరారోపణ పత్రంలో నేను యీ పేరు ఉదహరించటం జరిగింది.

మంగళగిరిలో చిన్న కారు దొంగతనం

మంగళగిరి, ఆగస్టు 4

ఈ నెల 2 వ తేదీ రాత్రి కొంతమంది గూండాలు, ఎ. పి. ఎం. 4795 నంబరుగల అంబాసిడర్ చిన్న కారును కొంగిలించి ఆచూకీ లేకుండా పోశారు. గూండాలు కారు దొంగిలించి కారు లాలపేట వైపు తీసుకువెళుతూ కంతేరు దొంతరవరకు కారు పోయిన తరువాత డ్రైవర్‌ను తన వశంగొట్టి నోట్లో గుడ్డ పెట్టి క్రింద పడవేసి కారును తీసుకెళ్ళారు.

ఈ కొంగతనం వత్తకంప్రకారం జరిగినట్లు తెలుస్తున్నది. 2 వ తేదీ గుంటూరునుండి నలుగురు వ్యక్తులు అ. టి. ఎం. బస్సులో వచ్చారు. ఇద్దరు తంగేళ్ళ దొంతవద్ద దిగారు. మరో యిద్దరు మంగళగిరివద్ద కారు నుండి దూకగల మాట్లాడుకున్నారు.

ఈ కేసును పోలీసులు, యస్. పి. దర్యాప్తు చేస్తున్నారు.

ఒక దశగా నిన్నటి గూండాలు జరిపే యీ లాంటి హత్యలను నిరోధించడానికి వెంటనే తగ్గులు తీసుకోవాలని యిక్కడి ప్రజలు కోరుతున్నారు. (ఎ. వి.)

సూజిబీడు తాలూకా వ్యవసాయ కార్మిక నాయకునిపై

హత్యా ప్రయత్నం

నూజివీడు, ఆగస్టు 3

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా దిగవల్లి గ్రామంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు శ్రీ కొంకా బాలసుబ్రహ్మణ్యాన్ని జూలై 28వ తేదీ రెల్లవాయిరూపున హత్య చేసేందుకు కొంతమంది దుండగులు ప్రయత్నించారు.

బలిపాలెంలో పీర్ల కాల్వవద్ద శ్రీ బాలసుందరం నడుచుకొని వెళ్ళిపోతున్నప్పుడు యీ హత్యాయత్నం జరిగింది. దుండగులు సుందరం ఎడమ మోచేతిలో బరిసెతో పొడిచేందుకు ప్రయత్నించారు. అయితే బరిసెలోని ఒక అంగుళం క్రిందకు జరుగుట వలన ప్రాణాపాయం తప్పింది.

శ్రీ సుందరం ప్రస్తుతం నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

తనను హత్య చేసేందుకు ప్రయత్నించిన వారిని గూర్చి నూజివీడు పోలీసు అధికారి శ్రీ సుందరం స్టేట్‌మెంట్ యిచ్చాడు. అయినా పోలీసులు యింతవరకూ నిందితులపై ఎలాంటి చర్య తీసుకోలేదు. కనీసం గ్రామంలోకి వెళ్ళి విచారణకూడా జరపలేదు.

హైద్రాబాద్ కెమికల్స్ కంపెనీ ఉత్పత్తుల విస్తృత కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 3

ప్రస్తుతం వస్తున్న సప్లాయి అదికమం చేయడం ఉత్పత్తిని అధికం చేసే కార్యక్రమాన్ని ప్రకటించి యీనమ్యాన్యగల హైదరాబాద్ కెమికల్స్, స్పెషలైజ్‌కంపెనీ ప్రారంభించింది.

ఈ విషయాన్ని యీరోజు శాసనసభలో పరిశ్రమల మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తెలియచేశారు.

శ్రీ బద్రి విశాల్‌పిట్టి వేసిన మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ సంవత్సరానికి 10 వేలటన్నులు ఉత్పత్తిచేసే అల్యూమినియం క్లోరైడ్‌ను ఇటీవల ప్రారంభించారన్నారు. క్లోరో సల్ఫోరిక్ యాసిడ్ స్పెషలిటీ కెమికల్స్ కంపెనీకి అనుమతి అధికరించడం.

మరింతగా కంపెనీని విస్తరించేందుకు వనరులు పెంచడానికి ఏర్పాటు చేశారని మంత్రి అన్నారు.

1970 సెప్టెంబర్ 30 నాటికి కంపెనీ మూల ధనం రు. 24,82,771 లు. అందులో ప్రభుత్వ పెట్టుబడి 53.4 శాతం వరకు వున్నది. 1971 మార్చి 31 నాటికి ఇది రు. 18,18,359 లకు పెరిగింది.

1967-69 మధ్య కంపెనీకి నష్టాలు వచ్చాయి.

కంపెనీ విస్తరణకు ఆర్థిక సహాయం చేయడమేగాక పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ కూడా. కొత్త ఉత్పత్తులకు సంబంధించి ఇచ్చిన సలహాలు అర్థిక సహాయం కూడా అందించింది. ఆ విధంగా కంపెనీ ఉత్పత్తి పెరగడానికి దోహదపడ్డాయి.

బాల సాహిత్యం

రేడియో అన్నయ్య వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 3

బాల సాహిత్యాభివృద్ధికై ప్రత్యేక అకాడమీ ఏర్పాటు చేయాలని, బాలల కొరకు ప్రత్యేక తరహా చిత్రాలు నిర్మించాలని, ఆందుకు ప్రభుత్వము, ప్రజాహిత సంస్థలు పూనుకోవాలని ఇందిరా నేటి నాయుంత్రం మద్రాస్ రేడియో కేంద్రానికి చెందిన బాలానందం కార్యక్రమం నిర్వాహకులైన శ్రీ న్యాయపతి రాఘవరావు (రేడియో అన్నయ్య) పత్రికల వారితో అన్నారు.

రేడియో అక్కయ్యా, అన్నయ్యలుగా పేరొందిన శ్రీమతి న్యాయపతి రామేశ్వరమ్మ, శ్రీ న్యాయపతి రాఘవరావులు స్థానిక కొబ్బరి అడిటోరియంలో నివాస నగర ఏర్పాటుచేసి అడిగింది.

సభకు శ్రీమతి మదిశెట్టి అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ తుర్లపాటి సుబ్రహ్మణ్యరావు ప్రసంగించుతూ దాదాపు మూడు దశాబ్దాల నాటి బాలసాహిత్య రంగంలో ప్రముఖులైన నిర్వహించిన శ్రీమతి రామేశ్వరమ్మ, శ్రీ రాఘవరావులు కృషిని కొనియాడారు.

శ్రీ పాటిబండ్ల సుందరరావు మాట్లాడుతూ లక్షలాది బాల బాలికల్లో బాల సాహిత్యం ద్వారా రేడియో అక్కయ్యా, అన్నయ్యలు వ్యక్తిత్వ శక్తిని పెంపొందించారని అన్నారు.

విజయవాడ ఆకాశవాణి డైరెక్టర్ శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు ప్రసంగించుతూ బాలానంద కార్యక్రమాలద్వారా వీరిద్దరు బాలల అభిమానాన్ని చూరగొన్నారని, వీరు చిత్ర బాల దంపతులు' అని అన్నారు.

సభా ప్రారంభాన శ్రీమతి విజయమూరి లక్ష్మి స్వాగతం చెప్పారు.

శ్రీమతి రామేశ్వరమ్మకు, రాఘవరావు లకు సూతన వస్త్రాలు అందజేసి సన్మానించారు. బాలబాలికలు పూలమాలలు వేశారు.

సభకు శ్రీ జి. రామకృష్ణ, శ్రీమతి లక్ష్మి ప్రసంగించిన పిదప, శ్రీమతి విజయమూరి లక్ష్మి సంగీత కచ్చేరితో సభ ముగిసింది.

లాటరి మొదటి బహుమతులు రు. 46,00,000

పంజాబ్	రు. 21,00,000	—10 సిరీస్‌లు	రు. 11.25 (రిజర్వు బోనస్)
రాజస్థాన్	రు. 10,00,000	—8 సిరీస్‌లు	రు. 7.25 "
కేరళ	రు. 7,00,000	—7 సిరీస్‌లు	రు. 8.25 "
మైసూరు	రు. 5,00,000	—5 సిరీస్‌లు	రు. 8.25 "
తమిళనాడు	రు. 3,00,000	—5 సిరీస్‌లు	రు. 8.25 "

అన్ని ఇతర రాష్ట్రాల లాటరీ టిక్కెట్లు లభించును.

38 టిక్కెట్ల ఒక సెట్ రు. 31/-. మాత్రం ఒక తమిళనాడు పిండికేటు బహుమతి మొత్తము మరియు పోస్టేజి అదనం. మనియార్డరు లేక పోస్టేజి అర్డరు లేక డిమాండ్ డ్రాఫ్ట్ పంపండి.

ప్రమీల ఏజెన్సీ,

4, మువ్వుయుత్తు మొదలి స్ట్రీట్, మద్రాసు-5.

తప్పిపోయినాడు

భీమవరం తాలూకా కోలవెన్ను గ్రామానికి చెందిన కోలవెన్ను గ్రామ కాపురస్తులు శ్రీ గొడవర్తి రామరాజు 31 వ తేదీన 12 గంటలకు తిరువలిపుండికి బయలు దేరినవాడు రేడియంటు గూడూరు వద్ద తప్పిపోయినాడు. వయస్సు 40 సంవత్సరాలు గుండ్రటి ముఖం; గుండు గీయించుకొన్నాడు; ఒక కన్ను మెల్ల; సాంబరాణి యాండ; అనారోగ్యంగా యుండటాడు; సాంబరా నడుస్తాడు. పై గుర్తులుగల అపామీని పట్టించి ఇచ్చిన వారికి తగిన బహుమతి యివ్వబడును.

పి. బలరామరాజు,
కోలవెన్ను (P. O).
వయా కాళ్ళ,
భీమవరం తాలూకా,
పశ్చిమగోదావరి జిల్లా (A. P).

ప్రకటన

వర్షిస్తుగోదావరిజిల్లా, భీమవరం తాలూకా గునుపూడి గ్రామ కాపురస్తులు శ్రీ పైడిపల్లి మాధవకృష్ణగారి దత్తతుడుగా పెంపబడిన పైడిపల్లి రామశేషయ్య ఇందుమూలముగా తెలియచేయునది.

ఈ మధ్య కొంతకాలముగా మా తండ్రి గారైన మాధవకృష్ణగారు దుర్వ్యవసనములు, దుస్సహవాసాలవలన నాయందు అకారణముగా కార్పణ్యము వహించి, నన్ను వదిలివేసి ఉద్దేశ్యముతో మాకు రావలసియున్న బాకీలు వసూలు చేసుకొని నాకు తిండి తిప్పలు లేకుండా పరిష్కరించుకొంటున్నట్లుగా నాకు తెలియవచ్చినది. దత్తత కాలమునుండి అనగా ది 8-2-1941 నుండియూ మాకు ఉండుచున్న స్థిరచరాస్తులన్నింటిలో నేను హక్కు కల్గియున్నాను. మా తండ్రిగారు తరిపే అక్రమ వ్యవహారాలకు నేను బాధ్యుడ్ని కాదని (Bind) చేయవలసియున్నా ఇందుమూలముగా అందరికి తెలియచేయుచున్నాను.

పైడిపల్లి రామశేషయ్య వాలు,
గునుపూడి, భీమవరం
2-8-1971

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ

టెండరు తేదీ పొడిగింపు గురించి

ఈ క్రింద సుదహరించిన పనికి టెండర్లు అందుకొను తేదీలు మరియు దరఖాస్తులు అందుకొను తేదీలు ఈ క్రింద తెలిపిన విధముగా పొడిగింపబడినవి.

1. పనిపేరు: శ్రీకాకుళంజిల్లాలోని నారాయణపురం ఆనకట్ట దిగువ భూములకు నీటి వసతులను అందించుటకై గుత్తవల్లి కాలువను వెడల్పుచేసి కొత్త లింకు కాలువలను త్రవ్వుట.

	ఈ కార్యాలయము నెం. 1415 M ప్రకటించబడిన తేదీలు	పొడిగింపబడిన తేదీలు
2. టెండరు తీసుకొనుటకు తేదీ	4—8—71	9—9—71
3. టెండరు ఫారములు అమ్మకమునకు చివరిదినముగా నుండిన తేదీలు	28—7—71 నుండి 3—8—71	27—8—71 నుండి 1—9—71
4. టెండరు పత్రములు కొరకు దరఖాస్తులు అందుకొను ఆఖరు తేదీ	28—7—71	25—8—71
5. టెండర్లు తెరువబడు తేదీ సమయం	4—8—71 సాయంత్రం గం. 4.30 నిం. లకు	6—9—71 సాయంత్రం గం. 4.30 నిం. లకు

ఈ కార్యాలయమునుండి ప్రకటించబడిన నోటీసు నెం. 1415 M తేదీ 18—8—71 లో కనబరచిన మిగిలిన వివరములు మార్పు ఏమియూలేదు.

సూపరింటెండింగు ఇంజనీర్,
వార్డెడు సర్కిల్,
విశాఖపట్నం-3.



విశాలాంధ్ర పబ్లిషర్ మరియు ప్రచురణకర్త అండ్ ప్రింటర్ అండ్ పబ్లిషర్, డి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్ చే సుందరయ్య ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1 R. No. 113847